# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ శనివారం, 07 - డిసెంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 124 పేజీలు 11 వెల : 6/-


## రైతులకు రుణ పరిమితి పెంపు

- రుణ గ్రహీతలకు మళ్లీ నిరాశే..తగ్గనున్న జీడీపీ
- పెరగనున్న ద్రవ్యోల్బణం..మ్యూల్ అకౌంట్స్‌పై దృష్టి
- ఆర్బీఐ ఎంపీసీ నిర్ణయాలు వెల్లడి



**ముంబయి:** అధిక వడ్డీ రేట్లతో ఒత్తిడిని ఎదుర్కొంటున్న రుణ గ్రహీతలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మరోమారు నిరాశనే మిగిల్చింది. మరోవైపు, రైతులకు రుణ పరిమితిని పెంచి.. వ్యవసాయ రంగానికి కొంత ఉపవశమనం కలిగించింది. డిసెంబరు 4 నుంచి మూడు రోజుల పాటు జరిగిన ద్రవ్య పరపతి విధాన సమీక్షా (ఎంపీసీ) భేటీ నిర్ణయాలను శుక్రవారం ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ మీడియాకు వెల్లడించారు. చిన్న, సన్నకారు రైతులకు తనఖారహిత వ్యవసాయ రుణాల పరిమితిని రూ. 2 లక్షలకు పెంచుతున్నామన్నారు. ప్రస్తుతం ఈ పరిమితి రూ. 1.6 లక్షలుగా ఉన్నది. పెంచిన రుణ పరిమితిని రైతులు ఎలాంటి తనఖా లేకుండా బ్యాంక్‌ల నుంచి పొందవచ్చన్నారు. పెట్టుబడి ఖర్చులు, ద్రవ్యోల్బణం, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని రుణ పరిమితిని పెంచామని శక్తికాంత తెలిపారు. 2019లో ఈ పరిమితిని రూ. 1 లక్ష నుంచి రూ. 1.6 లక్షలకు పెంచుతూ ఆర్బీఐ నిర్ణయం తీసుకున్నది. కీలక వడ్డీ రేట్లను వరుసగా 11వ సారి యథాతథంగా కొనసాగించాలని ఆర్బీఐ నిర్ణయించింది. అయితే, బ్యాంకుల్లో నగదు లభ్యత సమస్యలను పరిష్కరించాలని భావించినట్టు శక్తికాంత తెలిపారు. ఇందుకోసం నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్ఆర్)ను 4.5 శాతం నుంచి 4 శాతానికి తగ్గించామన్నారు. దీంతో బ్యాంకులు మరిన్ని రుణాలు మంజూరు చేసేందుకు వీలుంటుందన్నారు. ఈ నిర్ణయంతో బ్యాంకింగ్‌లోకి అదనంగా రూ. 1.16 లక్షల కోట్ల నిధులు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. ఖాతాదారుల డిపాజిట్లలో కొంత సొమ్మును ఆర్బీఐ వద్ద జమ చేయడమే సీఆర్ఆర్. దీంతో డిపాజిట్‌దారుల సొమ్ముకు రక్షణ కల్పించాలనేది దీని ప్రధాన ఉద్దేశ్యం. అదేవిధంగా, ఇకపై చిన్న బ్యాంకులు కూడా యూపీఐ ద్వారా క్రెడిట్ లైన్‌ను ఆఫర్ చేసేందుకు అనుమతి కల్పించినట్టు శక్తికాంత తెలిపారు.

### వృద్ధి 6.6 శాతమే..

వరుసగా 11వ సారి రెపో రేటును 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్టు శక్తికాంత వెల్లడించారు. 2023 ఫిబ్రవరి నుంచి ఈ వడ్డీ రేటు మారలేదు. ద్రవ్యోల్బణం, ఇతర అంశాలను దృష్టిలో పెట్టుకొని ఈసారి కూడా మార్పులు చేయొద్దని నిర్ణయించామన్నారు. 2024-25లో వాస్తవ జీడీపీ వృద్ధి రేటు 6.6శాతంగా ఉండొచ్చని అంచనా వేశారు.

మిగతా 11లో..

## ఇక బెనిఫిట్ షోలకు అనుమతివ్వం

### అల్లు అర్జున్ ప్రీమియర్ షోకి వెళ్లడం సరికాదు

- థియేటర్ వద్ద మహిళ మృతిపై మంత్రి కోమటిరెడ్డి
- చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టీకరణ
- కొనసాగుతున్న దర్యాప్తు.. బాధ్యులపై నేడో రేపో చర్యలు?



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణలో ఇక నుంచి విడుదలయ్యే సినిమాలకు 'బెనిఫిట్ షో'లు వేసుకునేందుకు అవకాశం ఇవ్వబోమని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. సంధ్య థియేటర్‌లో 'పుష్ప-2' ప్రీమియర్ షో చూడ్డానికి వెళ్లిన రేవతి అనే మహిళ.. అక్కడ తొక్కిసలాటలో చనిపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె మృతి తనను ఎంతగానో కలచివేసిందన్నారు. బెనిఫిట్ షో ప్రదర్శించే సమయంలో అల్లు అర్జున్ థియేటర్లకు వెళ్లడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. సినిమా చూసేందుకు వచ్చిన మహిళ మరణించినా.. హీరో, చిత్ర బృందం స్పందించకపోవడం బాధాకరమన్నారు. 'ఇప్పుడు మనిషి ప్రాణాన్ని తీసుకురాగలరా?' అని వారిని నిలదీశారు. ఈ సినిమా రూ.వేల కోట్లు వసూలు చేస్తున్నట్టు చెబుతున్నారని.. కాబట్టి, బాధిత కుటుంబానికి రూ. 25 లక్షలు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని మంత్రి పేర్కొన్నారు. "ఆ సినిమా హీరో, ప్రొడ్యూసర్లకు చెప్తున్నా వాళ్లను ఆదుకోవాల్సిందే" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా.. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటపై దర్యాప్తు ముమ్మరం చేశామని పోలీసులు తెలిపారు. బాధ్యులపై ఒకటి-రెండు రోజుల్లోనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.



## తెలంగాణ తల్లి కొత్త విగ్రహ నమూనా విడుదల

- 9న ఆవిష్కరించనున్న సీఎం రేవంత్
- బంగారు వర్ణం అంచుతో ఆకుపచ్చ చీర, గాజులు
- ఎడమ చేతిలో వరి సహా చిరు ధాన్యాల కంకులు
- అభయహస్తంగా కుడి చేయి.. మెడలోన నగలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బంగారు రంగు అంచుతో ఆకుపచ్చ చీర, రెండు చేతులకు ఎరుపు, ఆకుపచ్చ రంగు గాజులు, ఎడమ చేతిలో వరి, జొన్న, మొక్కజొన్న, సజ్జ కంకులు, కాళ్లకు మెట్టెలు, పట్టీలు, మెడలో బంగారపు గొలుసులు, నుదుట రూపాయి కాసంత ఎర్రటి బొట్టుతో నిండైన గ్రామీణ మహిళ రూపం ఇది.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈనెల తొమ్మిదో తేదీన ఆవిష్కరించనున్న తెలంగాణ తల్లి తాజా విగ్రహం, సబ్బండ వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ విగ్రహం రూపుదిద్దుకుంది. సచివాలయం ప్రధాన ద్వారం ఎదుట రాష్ట్ర ప్రభుత్వం దీనిని ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. 3 అడుగుల గద్దెపై 17 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేస్తున్న కాంస్య విగ్రహ నమూనాను శుక్రవారం విడుదల చేసింది. గత ప్రభుత్వం రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహం రాచరిక పోకడలతో ఉందని, తెలంగాణ ఆనవాలు లేదంటూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఆరోపించిన విషయం తెలిసిందే. తాము అధికారంలోకి రాగానే అసలైన తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించి, ఆవిష్కరిస్తామని చెప్పింది. అన్నట్లుగానే.. గత ఏడాది డిసెంబరులో అధికారం చేపట్టిన వెంటనే విగ్రహం రూపకల్పనపై దృష్టిసారించింది. తెలంగాణ గ్రామీణ మహిళ రూపాన్ని ప్రతిబింబించేలా దీనిని రూపొందించింది.

## ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులకే.. నేరగాళ్లకు కాదు

- ఆరు నెలల్లోనే నిందితులకు శిక్ష పడేలా ఏర్పాట్లు
- విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యందే బాధ్యత
- పీఈటీల లాగా డ్రగ్స్ గుర్తించేవారిని నియమించాలి
- ఠాణాల్లో డాబు, దర్పం ప్రదర్శిస్తే లోపలేసెయ్యండి
- హెూం గార్డుల రోజువారీ వేతనం వెయ్యికి పెంపు
- ప్రమాదంలో చనిపోతే కుటుంబానికి రూ.5 లక్షలు
- ట్రాన్స్‌జెండర్లకు ఇందిరమ్మ ఇల్లు: సీఎం రేవంత్ రెడ్డి
- 2వేల మందితో ఎస్‌డీఆర్ఎఫ్.. వాహనాల ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"డ్రగ్స్, గంజాయి కేసుల్లో శిక్షల శాతం తక్కువగా ఉంది. సదరు కేసులు కూడా నాలుగైదేళ్ల విచారణ తర్వాత న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. ఇకపై అలా కుదరదు. డ్రగ్స్, సైబర్ నేరాల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. 6 నెలల్లో నిందితులకు శిక్షలు పడేలా వీటి ఏర్పాటు అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించాం. అంతేనా.. న్యాయ వ్యవస్థ, న్యాయవాదులకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాల్సి ఉంది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పీఈటీ తరహాలో విద్యా సంస్థల్లో మత్తు పదార్థాలను గుర్తించే వారిని కచ్చితంగా నియమించుకోవాలన్నారు. విద్యా సంస్థల్లో మత్తు పదార్థాలు పట్టుబడితే యాజమాన్యాల్ని బాధ్యుల్ని చేయాలని ఆదేశించారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా నెక్లెస్ రోడ్డులోని హెచ్ఎండీఏ గ్రౌండ్‌లో హెూంశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, డీజీపీ జితేందర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగుతోందని, ఆరు గ్యారెంటీలతోపాటు ఏడో గ్యారెంటీగా 4 కోట్ల ప్రజలకు స్వేచ్ఛను ఇచ్చే బాధ్యత తమదని చెప్పారు.నాడు పోలీసలు రాజకీయ ఒత్తిళ్లు, ఆదేశాల మేరకే పని చేశారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాది కాలంలో ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా పైరవీలకు తావు లేకుండా సమర్థతను బట్టి వారికి తగు హెూదా కల్పించామని చెప్పారు. పైరవీలకు ఆస్కారం లేకుండా పాలనను దృష్టిలో ఉంచుకుని నియామకాలు చేశామన్నారు. "నేరాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఒకప్పుడు, హత్యలు, రేప్‌లు, ఆర్థిక నేరాలు ఉండేవి. ఇప్పుడు సైబర్, డ్రగ్స్ నేరగాళ్లు కనిపిస్తున్నారు. వీరిని కట్టడి చేసేందుకు కఠినంగా వ్యవహరించాలి.

మిగతా 11లో..

## గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు కుదరదు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గ్రూప్1 అంశంలో రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించిం ది. గూప్-1 నోటిఫికేషన్ రద్దు కుదరదని అత్యున్నత న్యాయస్థానం తేల్చి చెప్పిం ది. నోటిఫికేషన్ రద్దు, మె యిన్స్ వాయిదా కోరుతూ వేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టేసింది. అభ్యర్థుల అభ్యంతరాలను పక్కన పెట్టి మెయిన్స్ పరీక్షల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం ధర్మాసనం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కొత్త నోటిఫికేషన్ చట్టవిరుద్ధమని హైకోర్టులో అభ్యర్థులు పిటిషన్‌ను దాఖలు చేశారు. ప్రిలిమ్స్‌లో 14 తప్పులున్నాయని పిటిషన్‌లో అభ్యర్థులు పేర్కొన్నారు. గ్రూప్-1 మెయిన్స్ వాయిదా వేయాలని ఈ క్రమంలో అభ్యర్థులు హైకోర్టును కోరారు. అభ్యర్థుల వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టుకు అభ్యర్థులు వెళ్లారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం, పిటిషనర్లు మెయిన్స్‌కు క్వాలిఫై కానందున వాయిదా అవసరం లేదని సుప్రీంకోర్టు స్ప ష్టం చేసింది. పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవరసమని సు ప్రీంకోర్టు తేల్చి చెప్పింది. కోర్టులు జోక్యం వల్ల ఉద్యోగ నియామకాల ప్రక్రియలో తీవ్ర జాప్యం అవుతుందని ధర్మాసనం అభిప్రాయపడిం ది. అభ్యర్థుల అభ్యంతరాలను పక్కన పెట్టి మెయిన్స్ పరీక్షల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కాగా, గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2022లో 503 గ్రూప్-1 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ పోస్టుల కోసం రెండుసార్లు పరీక్షలు నిర్వహించగా ఒకసారి పేపర్ లీక్ అవడం కారణంగా, మ రొకసారి నిర్వహణ లోపం కారణంగా రద్దు అయ్యాయి. రెండోసారి నిర్వహించిన పరీక్ష ఫలితాలను వెల్లడించేలా అనుమతివ్వాలని సు ప్రీంకోర్టును గత ప్రభుత్వం కోరింది. అయితే, ప్రస్తుతం వచ్చిన కాం గ్రెస్ ప్రభుత్వం సుప్రీంలో వేసిన పిటిషన్‌ను విత్ డ్రా చేసుకోగా కోర్టు అనుమతిచ్చింది. దాంతో టిఎస్‌పిఎస్‌సి 503 పోస్టులకు మరో 60 పోస్టులను కలిపి కొత్తగా 563 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చింది. వయో పరిమితి పెంపు : గ్రూప్-1 నోటిఫికేషన్ విషయంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది టీఎస్పీఎస్సీ. వరుసగా రెండుసార్లు పరీక్ష రద్దు కావడం, రెండేళ్లు ముగియడంతో

మిగతా 11లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
07-12-2024
2

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ కు నివాళి



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. స్థానిక పులాంగ్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆలోచనలతోనే తెలంగాణ సాధ్యం అయ్యింది అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ అన్నారు. వారి ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. బీసీలకు దామాషా ప్రకారం రిజర్వేషన్లు వచ్చినప్పుడే అంబేద్కర్ గారి ఆశయాలు నెరవేరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్, ధర్మనం దేవేందర్, కరిపే రవింధర్, కొయ్యాడ శంకర్, శ్రీలత, వాసం జయ, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

## జక్రాన్ పల్లి విమానాశ్రయ నిర్మాణం, స్థల అనుమతికి ఎలాంటి ప్రతిపాదనలు అందలేదు

### లోక్ సభలో ఎంపీ అర్వింద్ ప్రశ్నకు సహాయ మంత్రి మురళీధర్ మొహెూల్ సమాధానం

### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుని సైతం కలిసిన ఎంపీ అర్వింద్

### ఈ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేష్ గౌడ్, ఎమ్మెల్యేలు భూపతి రెడ్డి, సుదర్శన్ రెడ్డి చొరవ తీసుకొని ప్రతిపాదన పంపాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో జక్రాన్ పల్లి వద్ద నిర్మించాలన్న గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ల నిర్మాణానికి స్థల అనుమతి కోరుతూ తెలంగాణ ప్రభుత్వం నుంచి కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహెూల్ తెలిపారని నిజామాబాద్ ఎంపీ అరవింద్ పేర్కొన్నారు.



గురువారం లోక్ సభలో నిజామాబాద్ ఎంపీ అర్వింద్ అడిగిన ప్రశ్నకి ఆయన బదులిచ్చారు. తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా విమానాశ్రయాల నిర్మాణానికి ఆరు చోట్ల ఫ్రీ ఎలిజిబిలిటీ అధ్యయనం నిర్వహించిందని, అందులో భాగంగా వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో బ్రౌన్ ఫీల్డ్, నిజామాబాద్ జిల్లాలోని జక్రాన్ పల్లి వద్ద గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణానికి సాంకేతికంగా వీలున్నట్టు గుర్తించిందని తెలిపారు. ఈ మూడు చోట్ల ఏర్పాట్లు నిర్మించాలంటే అబ్బకిల్ లిమిటేషన్ సర్ఫేసెస్ సర్వే నిర్వహించి, కేంద్ర పౌర విమానయాన శాఖ, ఇతర రెగ్యులేటరీ, చట్టబద్ధ సంస్థల నుంచి అనుమతులు తీసుకోమని తెలంగాణ ప్రభుత్వానికి ఏఏఐ సూచించిందని మంత్రి పేర్కొన్నారు. ఇదే అంశంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును, వారి కార్యాలయంలో ఎంపీ అర్వింద్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యి, అనుమతుల జాప్యం పై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు జక్రాన్ పల్లి విమానాశ్రయ నిర్మాణం, అందుకు స్థల అనుమతి కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని, ఏళ్లుగా ఓఎల్ఎస్ సర్వే పెండింగ్లో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మీడియా ప్రకటన విడుదల చేస్తూ ఓఎల్ఎస్ సర్వే చేస్తే ఎయిర్పోర్ట్ పనులు ప్రారంభమవుతాయని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు పంపిన తరువాత అతి త్వరగా జక్రాన్ పల్లిలో విమానాలు దిగే ఆస్కారం ఉందన్నారు. ఏళ్లుగా సర్వే పెండింగ్లో ఉంటే గత సీఎం కెసిఆర్, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. విమానాశ్రయ ఏర్పాటు అంశంలో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, సుదర్శన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే భూపతి రెడ్డి చొరవ తీసుకొని కేంద్రానికి త్వరగా ప్రతిపాదనలు పంపాలన్నారు.

## జ్ఞానానికి ప్రతీకగా నిలిచిన గొప్ప వ్యక్తి డాక్టర్ అంబేద్కర్

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జ్ఞానానికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడు, గొప్ప వ్యక్తి డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఎస్సి మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా పులంగ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి నాయకులు కర్తకర్తలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతు.. అంబేద్కర్ ఒక జాతికి నాయకుడు కాదని అంతర్జాతీయ నాయకుడిగా ఈ రోజు ప్రపంచ దేశాలు సైతం గౌరవించే ఒక శక్తిగా ఏదగడం భారతీయులుగా గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రచించి జ్ఞానానికి ప్రతికగా నిలిచిన వ్యక్తి అంబేద్కర్ అని, అటువంటి మహనీయున్ని స్వయంగా ఐక్యరాజ్య సమితి సింబల్ ఆఫ్ నాలెడ్జ్ గా గుర్తించడం జరిగిందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే తమకు పవిత్ర గ్రంథం అని, అంబేద్కర్ కల్పించిన హక్కుతోనే తను ఎమ్మెల్యేగా సేవచేయడం జరుగుతుందని, ఆ హక్కులతోనే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం అంబేద్కర్ పేరు, ప్రతిష్టలు ప్రపంచదేశాలకు విస్తరించే విదంగా పంచతీర్ధల పేరుతో అతని పుట్టుక దగ్గర నుంచి ఆయన గడిపిన ప్రదేశలన్ని పంచతీర్ధల పేరుతో ఐదు క్షేత్రాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అంబేద్కర్ కలలు కన్నట్లు వారి ఆశయాలకు అనుగుణంగా బిజెపి అధికారంలోకి వచ్చాక బడుగు బలహీన వర్గాలకు సముచిత న్యాయం కల్పించడం జరుగుతుందని, అందులో భాగంగా ఒక మైనారిటీ వ్యక్తి అబుల్ కలామ్, దళిత సామజిక వర్గం నుంచి రామ్ నాథ్ కోవిద్, గిరిజన సామజిక వర్గం నుంచి ద్రౌపతి మూర్మ్ ను రాష్ట్రపతి చేసిన ఘనత బిజెపిదని అన్నారు. అంబేద్కర్ గారి ఆశయాలకు, ఆకాంక్షాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు పోతుందని ప్రతి పౌరుడు అంబేద్కర్ ను, వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఐదు డిమాండ్లను పరిష్కరించని పక్షంలో ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం

### డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ మహారాజ్

### ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రజల సమస్యల లో భాగంగా తాము డిమాండ్ చేసిన ఐదు సమస్యలను పరిష్కరించని పక్షంలో ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమేనని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పేద మధ్య తరగతి వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ ప్రజలకు విద్యా, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు సాధనకై జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ మహారాజ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్యను అందించాలని, ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందించాలని, ప్రజలందరికీ చేసుకోవడానికి వారి వారి అర్హతలను బట్టి ఉపాధి అందించాలని, అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యంతో ఒక ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలని, అర్హులైన వారందరికీ 200 గజాల స్థలంలో నాలుగదుల ఇల్లు నిర్మించి



ఇవ్వాలని ఈ 5 డిమాండ్స్ ను గత నెల రోజుల నుంచి ప్రభుత్వం ముందు ఉంచుతూ జిల్లా కలెక్టర్ కు, ఎమ్మార్వో కు వినతిపత్రం ఇచ్చినా ఇలాంటి స్పందన లేదన్నారు. ఈ 10 రోజుల్లో ఎలాంటి స్పందన లేని యెడల ఈ నెల16 తేదీన అమరణ నిరాహారదీక్ష చేయడానికి సిద్దపడి ఉన్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సుమన్, ప్రేమ్, జిల్లా నాయకులు ప్రశాంత్, రమేష్, కైలాష్, మైపాల్, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆవిష్కరణలతోనే దేశాభివృద్ధి సాధ్యం

### ఇన్స్పైర్ అండ్ సైన్స్ ఫెయిర్ ప్రదర్శన ప్రారంభోత్సవంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

నేటి సాంకేతిక యుగంలో సరికొత్త ఆవిష్కరణలతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ స్కూల్లో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి ఇన్స్పైర్ అండ్ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన - 2024 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ ఇన్నోవేషన్ లేకుంటే దేశ అభివృద్ధి సాధ్యం కాదన్నారు. ఇలాంటి ఆవిష్కరణలతోనే జీవనం ప్రమాణాలు సైతం పెరగడానికి దోహదపడుతుందని సూచించారు. దీనికి సంబంధించి ఆంగ్లంలోని ఒక నానుడిని ఉదాహరించి వివరించారు. ఏదైనా ఒక ప్రదర్శన ప్రయోగాత్మకంగా చేస్తేనే అది గుర్తుండి పోతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రయోగాత్మక ప్రదర్శనలతో సత్ఫలితాలు సాధించగలుగుతామన్నారు. అయితే సాధారణంగా మనం చేసే ప్రయోగాల్లో విఫలమవడం సహజమని తెలుపుతూ... వందల సంఖ్యలో చేసే ప్రయోగాల్లో ఏదో ఒకటి తగిన ఫలితాన్ని ఇస్తుందన్నారు. అలాగని ప్రయత్నాలు మానుకోకుండా నిరంతరం ప్రయోగాల్లో ప్రయత్నాలు కొనసాగిస్తుండాలని సూచించారు. ఇది మన నిజజీవితంలోనూ ఒక ఉదాహరణగా తీసుకోవాలని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ఈ ప్రదర్శనలో ఫుడ్ అండ్ హెల్త్ హైజెనిక్, ట్రాన్స్పోర్ట్ అండ్ కమ్యూనికేషన్, నాచురల్ ఫార్మింగ్, డిజాస్టర్ మేనేజ్మెంట్, మ్యాథమెటిక్స్ మోడలింగ్, కమ్యూనికేషన్ థింకింగ్ ఇలాంటి అంశాలపై ప్రదర్శనలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అయితే



ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఎన్విరాన్మెంటల్ పొల్యూషన్, గ్లోబల్ వార్మింగ్ అంశాలను సైతం జోడిస్తే బాగుండేదని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యార్థుల సైతం ఉన్నత స్థాయిలో గుర్తింపు పొందే విధంగా సరికొత్త ఆవిష్కరణలతో కృషి చేయాలని సూచించారు. సుమారు 400కు పైగా ప్రదర్శనలు పాల్గొనడం అభినందనీయమని, ఇంతటి ఏర్పాటులు చేసిన జిల్లా విద్యాశాఖను, ఉపాధ్యాయులను అభినందించారు. ఇంతటి గొప్ప కార్యక్రమానికి తాను హాజరు కావడం గర్వంగా ఉందన్నారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులచే ఏర్పాటుచేసిన వివిధ ప్రదర్శనలను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా సభాధ్యక్షత వహించగా గౌరవ అతిథిగా అడిషనల్ కలెక్టర్ అంకిత్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సైన్స్ అధికారి కే. గంగా కిషన్, డైట్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవికుమార్, ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ ప్రిన్సిపల్ రెవరెండ్ ఫాదర్ జోయిస్ థామస్, వాసుదేవరావు, సాయిరెడ్డి, కాంతారావు, సీతయ్య, సురేష్, అబ్జర్వర్ గా నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ నుంచి పింటూ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మోహన్ రెడ్డి, వెనిగళ్ళ సురేష్, జమీలుల్లా, వినోద్ కుమార్, శ్రీకాంత్, కృపాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు తెలంగాణ రచయితల సంఘం పదేండ్ల పండగ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

తెలంగాణ రచయితల సంఘం స్థాపించబడి దశాబ్ద కాలం పూర్తయిన సందర్భంగా ఈనెల 8వ తేదీ హైదరాబాద్ రవీంద్ర భారతిలో తెలంగాణ రచయితల సంఘం "పదేండ్ల సాహిత్య సభలు" నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఘనపురం దేవేందర్ తెలిపారు. శుక్రవారం నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో సమావేశానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఘనపురం దేవేందర్ మాట్లాడుతూ ఈ సందర్భంగా తెలంగాణ అస్తిత్వ సాహిత్యం వర్తమాన సందర్భం అనే అంశంపై ఈ సాహిత్య సభలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో పరాంకుశం వేణుగోపాలస్వామి ప్రారంభోపన్యాసం, తెలంగాణ సాహిత్యం పై ఆచార్య సి కాసిం, తెలంగాణ సంస్కృతిపై, కొల్లాపురం విమల, తెలంగాణ భాష పై ఆచార్య బాణాల భుజంగ రెడ్డి, ప్రత్యేక ప్రసంగాలు చేస్తారన్నారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు జంగ వీరయ్య సంపాదకత్వంలో వెలువడిన ఇల్లు కవితా సంకలనాన్ని, నిజామాబాద్ రచయితలు వెలువరించిన పచ్చబొట్టు కవితా సంపుటిని ఆవిష్కరిస్తారని అనంతరం డాక్టర్ గంద్ర లక్ష్మణరావు అధ్యక్షతన కవి సమ్మేళనం జరుగుతుందని ఆయన తెలిపారు. డాక్టర్ నాళేశ్వరం శంకరం అధ్యక్షతన జరిగే ఈ సభలలో తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ చైర్మన్ డాక్టర్ నందిని సిధారెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, వైస్ ఛాన్సలర్ ఆచార్య సూర్య ధనంజయ్, డాక్టర్ నరసింహారెడ్డి, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్, మామిడి హరికృష్ణ, తెరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డాక్టర్ వి. శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్ పాల్గొంటారని, ఈ సభలకు నిజామాబాద్ జిల్లా నుంచి అధిక సంఖ్యలో కవులు రచయితలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్, తిరుమల శ్రీనివాస్ ఆర్య, డాక్టర్ మద్దుకూరి సాయిబాబు, సిర్పలింగం, విట్టం ధనుంజయ్, కొయ్యాడ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

### మొబైల్ యాప్ సర్వే విధానంపై అవగాహన సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాల్సిన విధానంపై మున్సిపల్ కమిషనర్లు, ఆయా మండలాల ఎంపిడిఓలు, తహశీల్దార్లకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. మొబైల్ యాప్ ను వినియోగిస్తూ క్షేత్రస్థాయిలో సర్వే చేయాల్సిన తీరును ఒక్కో అంశం వారీగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి ఏయే అంశాలను పరిశీలించాలి, మొబైల్ యాప్ లో వివరాలను ఏవిధంగా పొందుపర్చాలి అనే అంశాలను పీ.పీ.టీ ద్వారా ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., క్షేత్రస్థాయి సర్వే కోసం ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఇతర సిబ్బంది అందరికి యాప్ ద్వారా సర్వే జరపాల్సిన విధానంపై శనివారం అన్ని మండలాలలో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని ఎంపిడిఓలు, తహసీల్దార్లను ఆదేశించారు. సర్వే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరపాలని అన్నారు. ఎక్కడైనా అవకతవకలకు పాల్పడితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించిన కలెక్టర్, ఇదివరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరీలో చోటుచేసుకున్న పరిణామాల గురించి ఈ సందర్భంగా ఉటంకించారు. ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో చేపడుతూ గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. అవగాహన సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, డీఆర్డీఓ సాయాగౌడ్, నిజామాబాద్, ఆర్మూర్ ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

### అంబేద్కర్ కు నివాళులు అర్పించిన బార్ అసోసియేషన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహెూన్నతమైన వ్యక్తి అంబేద్కర్, ఈ సమాజానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించడంలో కీలక భూమిక పోషించిన జ్ఞాని మరియు న్యాయవాది వారి యొక్క ఆశా సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వసంతరావు పిల్లి శ్రీకాంత్, పులి జైపాల్, బిట్ల రవి, తుకారం, గంగారం, ప్రసాద్, చుక్కబొట్ల రాజు, ఏరేటి నారాయణ, చిన్య నాయక్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.





జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
07-12-2024

3

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో నిజామాబాద్ జిల్లా పనితీరు భేష్

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి కితాబు..

## ఈ.ఆర్.ఓ కార్యాలయాలు, ఈవీఎం గోడౌన్ ల సందర్శన.. ఈ.ఆర్.ఓలు, సహాయ ఈ.ఆర్.ఓలతో సమీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాల అమలులో నిజామాబాద్ జిల్లా యంత్రాంగం పనితీరు భేషుగ్గా ఉందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి ప్రశంసించారు. ఇతర అన్ని జిల్లాలతో పోలిస్తే ముసాయిదా ఓటరు జాబితా రూపకల్పన, మార్పులు, చేర్పులకు సంబంధించి దాఖలైన దరఖాస్తుల పరిష్కారం, రికార్డుల నిర్వహణలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రత్యేక చొరవ చూపుతున్నారని సంతృప్తి వెలిబుచ్చారు. జిల్లా పర్యటనకు హాజరైన సీఈఓ సుదర్శన్ రెడ్డి శుక్రవారం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి నిజామాబాద్ నగరంలోని ఆర్డీఓ కార్యాలయంలో కొనసాగుతున్న నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఈ.ఆర్.ఓ ఆఫీసును, బోధన్ లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో గల బోధన్ నియోజకవర్గ ఈ.ఆర్.ఓ ఆఫీసులను సందర్శించారు. నోటీసు బోర్డులపై అతికించిన ముసాయిదా ఓటరు జాబితాలను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, చిరునామాల మార్పు, పేర్ల తొలగింపు తదితర వాటికి సంబంధించిన దరఖాస్తుల పరిష్కారంలో మార్గదర్శకాలు పాటించారా లేదా అని రికార్డులను పరిశీలించి నిర్ధారణ చేసుకున్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాలో పేర్ల నమోదు కోసం ఆన్లైన్, ఆఫ్ లైన్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఈ.ఆర్.ఓలకు కీలక సూచనలు చేశారు. ప్రైవేట్ విద్యా సంస్థలలో కొనసాగుతున్న ఉపాధ్యాయులు, అధ్యాపకుల నుండి వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, బోధనేతర విధుల్లో కొనసాగే వారి పేర్లు ఎమ్మెల్సీ ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటరు జాబితాలో ఉండకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని హితవు పలికారు. ఓటరు జాబితా నుండి మృతి చెందిన వారి పేర్లు తొలగించే సందర్భంలో మరణ ధ్రువీకరణ పత్రం జత చేయాలని, కుటుంబ సభ్యుల నుండి నిరభ్యంతర పత్రం తీసుకోవాలని సూచించారు. జిల్లాకు ఆనుకుని మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం ఉన్నందున, పొరుగు రాష్ట్రంలో ఓటు హక్కు కలిగి ఉన్న పలువురు స్థానికంగా కూడా ఓటరు జాబితాలో పేర్ల నమోదు కోసం దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అలాంటి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపిన మీదట అర్హులైన వారి దరఖాస్తులను మాత్రమే ఆమోదించాలని అన్నారు. జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాముల పరిశీలన అనంతరం సీఈఓ వినాయకనగర్ లోని ఈవీఎం గోడౌన్ ను సందర్శించి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో బీ.యూలు, సీ.యులు, వీవీ.ప్యాట్ ల భద్రత ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలన జరిపారు. సీసీ కెమెరాలు సక్రమంగానే పని చేస్తున్నాయా లేదా అని గమనించారు. కట్టుదిట్టమైన ఏర్పాట్లు కలిగి ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.

### ఐ డి ఓ సి లో సమీక్ష సమావేశం

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిజామాబాద్ అర్బన్, రూరల్, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గాల ఎలెక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు (ఈ.ఆర్.ఓ), సహాయ ఈ.ఆర్.ఓలతో సీఈఓ సమీక్ష జరిపారు. ఎస్.ఎస్.ఆర్ ప్రక్రియలో భాగంగా చేపట్టిన కార్యక్రమాల గురించి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సీఈఓ కు వివరించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ.., జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాలు సజావుగా జరుగుతున్నాయని, ఇకముందు కూడా ఇదే తరహా శ్రద్ధ చూపాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని, శాసనసభ, పార్లమెంటు సాధారణ ఎన్నికలు ముగిసినందున ప్రస్తుతం లభించిన వెసులుబాటును సద్వినియోగం చేసుకుంటూ ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా ఓటరు జాబితా రూపొందేలా కృషి చేయాలని హితవు పలికారు. ఒక కుటుంబానికి చెందిన సభ్యులందరు ఒకే పోలింగ్ బూత్ పరిధిలో ఓటు హక్కు కలిగి ఉండేలా చూసుకోవాలని, చిరునామాలో తప్పులు, మార్పులు ఉంటే సరిచేసుకోవాలని, ఓటరు లిస్టులో ఫోటో స్పష్టంగా ఉండాలని అన్నారు. ఎస్ఎస్ఆర్ లో భాగంగా చేపడుతున్న కార్యక్రమాల గురించి ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీలకు సమాచారం తెలియజేయాలని, క్రమం తప్పకుండా వారితో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాల్సిందిగా గుర్తింపు పొందిన పార్టీలకు తెలియజేయాలని అన్నారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్, బాన్సువాడ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, కిరణ్మయి, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్, ఆర్మూర్ ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్ తదితరులు ఉన్నారు.

# యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా నాగుల రాజుగౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో భాగంగా ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామానికి చెందిన నాగుల రాజు గౌడ్ జిల్లాలోనే అత్యధిక భారీ మెజారిటీ సాధించి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన ఆన్లైన్ యూత్ కాంగ్రెస్ ఎలక్షన్లో జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా రాజుగౌడ్ పోటీ పడి 5582 అత్యధిక ఓట్లతో గెలుపొందారు. ఈ మేరకు ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ కమిటీ ప్రకటించిన ఫలితాల్లో ఆయన గెలిచినట్లు ప్రకటన వెలువరించింది. ఈ సందర్భంగా రాజుగౌడ్ మాట్లాడుతూ...తన విజయానికి సహకరించిన మిత్రులకు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి, ఎడపల్లి మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మక ముంచి ఎన్నుకొన్న ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

# నాగులవంచ సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ 68వ వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



భారత రత్న డాక్టర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సిపిఎం నాగులవంచ పార్టీ ఆధ్వర్యంలో జరిగింది కార్యక్రమంలో గ్రామ సిపిఎం పార్టీ కార్యదర్శులు రౌతు అప్పారావు, కొండలరావు ,సీనియర్ నాయకులుమునుకుంట సుబ్బారావు, తోటకూర. వెంకటనర్సయ్య,ఆలస్యం రవి, మాగం కొండలరావు, బైరు శ్రీరాములు,బైరు రామయ్య ,గంధం నాగార్జున, బొల్లికొండ యాదయ్య, యరదేశి నరసింహారావు, మొదలైన వారు నివాళులర్పించారు.

# ఎడపల్లి మండలంలో వరి నాట్లు షురూ...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండలంలో రబీ పంటలు వేసేందుకు రైతులు సన్నద్ధం అవుతున్నారు. ఈమేరకు గత నెలరోజులుగా వరినారును సిద్ధం చేసుకొన్నారు. బోరు బావుల వద్ద రైతులు వరి నారు మళ్లను సిద్ధం చేసి ఉంచుకొని రైతులు విత్తనాలు వేశారు. నారు పెరిగి పెద్దవుతున్న తరుణంలో బోరు భావుల వద్ద సిద్ధం చేసుకొన్న పంటపొలాల్లో వరి నాట్లు వేయడం ప్రారంభించారు. యూపీ, బీహార్ నుంచి వచ్చిన సుమారు100మంది కూలీలు ఎడపల్లి మండలంలోని అంబం, బాపునగర్, శివారులో నాట్లు వేయడం ప్రారంభించారు. వరినాట్లకు ఎకరాకు రూ.4వేల రూపాయలు చొప్పున కూలీ చెల్లిస్తున్నట్లు రైతులు పేర్కొంటున్నారు.

# అడుగుదీసి అడుగేస్తే అణచివేత

## అన్యాయాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు
## జై తెలంగాణ అంటే అరెస్టులు, జైళ్ళు
## అంబేద్కర్ కు నివాళులర్పించే హక్కు కూడా లేదా..?
## బీఆర్ఎస్ నేతలు, శ్రేణులపై కాంగ్రెస్ సర్కారు దాష్టికాలు
## అరాచక చర్యలే ఇందిరమ్మ రాజ్యం ప్రత్యేకతలా..?
## పోలీసు పాలనతో బీఆర్ఎస్ ను అడ్డుకోలేరు
## సీఎం రేవంత్ రెడ్డి ఫాసిస్టు చర్యలను అడ్డుకుంటాం
## మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



అడుగుదీసి అడుగేస్తే అణచివేత అమలు చేస్తున్నారు. అన్యాయాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. స్వరాష్ట్రంలోనూ చిట్టినాయుడి పాలనలో జై తెలంగాణ అంటే అరెస్టులు చేసి జైళ్ళపాలు చేస్తున్నారని ఆయన శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మండిపడ్డారు. అంబేద్కర్ వర్ధంతి జరుపుకోవడానికి కూడా ఇన్ని ఆంక్షలా..? రాజ్యాంగ నిర్మాతకు నివాళుల ర్పించకుండా నిర్బంధించడాన్ని ప్రజాపాలన అంటారా..? ఇందిరమ్మ రాజ్యమంటే ఇంతగా ప్రజలను హింసించడమా..? అని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని పట్టుకుని తిరుగుతున్న రాహుల్ గాంధీ నోటి వెంట నీతులు, రేవంత్ రెడ్డి నోటివెంట బూతులు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా హక్కులను కాలరాస్తోంది. 125 అడుగుల ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించి ఆ మహనీయుని స్ఫూర్తిని భావితరాలకు పంచిన చరిత్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ది అయితే ఆ విగ్రహానికి నివాళులు అర్పించకుండా అంబేద్కర్ ప్రతిష్టను మసకబార్చే పన్నాగం రేవంత్ రెడ్డి ది అని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ నేతలు, శ్రేణులను అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్లకుండా చేసిన కాంగ్రెస్ సర్కారు దాష్టికాలు, అక్రమ గృహ నిర్బంధాలు, తప్పుడు కేసులు, చట్టవ్యతిరేకమైన అరెస్టులను చూసి తెలంగాణ సమాజం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అసహ్యించుకుంటున్నదని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తల హౌస్ అరెస్టులను ఆయన తీవ్రంగా ఖండించారు. 'హస్తం' పాలన ప్రశ్నిస్తే లోపలేస్తం అన్నట్టుగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే బాసిజం, ఫాసిజం అన్నట్టుగా ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్య మంటేనే అణచివేత, అవినీతి మేత, అబద్దాల రోత అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇన్ని అరాచక చర్యలే ఇందిరమ్మ రాజ్యం ప్రత్యేకతలా..? అని ఆయన మండిపడ్డారు. పోలీసు పాలనతో బీఆర్ఎస్ ప్రజా ఉద్యమాన్ని అడ్డుకోలేరని ఆయన హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి ఫాసిస్టు చర్యలను అడ్డుకుంటామని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

# 9 వరకు ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో పేర్ల నమోదుకు అవకాశం

## జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు చెందిన అర్హత కలిగిన ఓటర్లు ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ఓటరు జాబితాలో పేర్ల నమోదు కోసం ఈ నెల (డిసెంబర్) 9 వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఈ సందర్భంగా సూచించారు. ఆన్లైన్ లో లేదా ఏఈఆర్ఓ కార్యాలయాల్లో నేరుగా కూడా ఓటర్లు దరఖాస్తులు సమర్పించవచ్చని సూచించారు. గతంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు సైతం మరోసారి తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాల్సి ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అర్హులైన ఓటర్లు జాబితాలో పేర్ల నమోదు కోసం గడువు లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్, బాన్సువాడ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, కిరణ్మయి, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్, ఆర్మూర్ ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్ తదితరులు ఉన్నారు.

# సమానత్వం, సామాజిక న్యాయం సాధించటమే అంబేద్కర్ కు నిజమైన నివాళి

## సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పులాంగ్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జీవిత లక్ష్యంగా కుల నిర్మూలన, అసమానతలు లేని భారతదేశ నిర్మాణం ఉండి అందుకొరకు ఈ దేశంలోని భూమి జాతీయ కరణ జరగాలని, పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు కూడా యాజమాన్య వాటా ఉండాలని, స్త్రీ పురుష సమానత్వం కోసం హిందూ కోడ్ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టిన సందర్భంలో ప్రభుత్వాలు అంగీకరించకపోతే కేంద్ర క్యాబినెట్ నుంచే ఆయన రాజీనామా చేసి బయటకు వచ్చారు. కానీ నేటి పాలకులు మనువాద సిద్ధాంతాన్ని ఆచరిస్తూ, కులాల్లో వ్యత్యాసాలను, అంటరానితనాన్ని, స్త్రీలు వంటింటికే పరిమితం కావాలని మనుధర్మ శాస్త్రాన్ని పాటిస్తున్నారని నేడు సమానత్వం కొరవడి, సామాజిక న్యాయం లభించక ప్రజల మధ్య తారతమ్యాలు పెరిగి మతవైశ్యమ్యాలకు దారితీస్తున్నాయని వీటికి వ్యతిరేకంగా ప్రజలందరూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం కలిసి పోరాటాల్లోకి రావాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లను అమలు జరపాలని అన్ని వర్గాల పేదలు పోరాటం చేసినప్పుడే అంబేద్కర్ కలలుగన్న సమానత్వం సామాజిక న్యాయం సాధించబడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, జిల్లా కమిటీ సభ్యులు విగ్నేష్, నగర నాయకులు కటారి రాములు, నరసయ్య, కృష్ణ, దినేష్, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లి మండలంలో అంబేద్కర్ వర్ధంతి...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

డా.బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు మండలంలోని ఆయా గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత సంఘం నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే సాటాపూర్ గేట్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పలువు మండల దళిత సంఘం నాయకులు పూలమాలలు వేసి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ.... అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చిన వ్యక్తి అని ఆయన చూపిన మార్గంలో నేటి యువతరం నడవాలని అలాగే ఆయన ఆశయాలను మనం నిలబెట్టాలని సూచించారు, భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీరడి సాయన్న, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బెజ్జంకి శంకర్, ప్రధాన కార్యదర్శి కట్ట సాయిలు, బాజినోళ్ల గంగారాం, గైని ప్రకాష్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు నీరడి రవికుమార్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అంజనికుమార్, గ్రామ అభివృద్ధి కమిటీ కోశాధికారి కట్ట లక్ష్మయ్య, ముత్తన్న, ఓ గంగాధర్, అశోక్, కోలా విజయ్ చందర్, ఇస్త్రారి కోల సాయిలు, చిన్న లక్ష్మయ్య, దండం కుమార్, సాయిలు, అల్వాల శ్రీను, వీరస్వామి, సుంకరి పోశెట్టి, బుడ్డపోశెట్టి, ఆయా గ్రామాల దళిత సంఘం నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.







# కాంగ్రెస్ ఆపన్న హస్తం కాదు - భాస్మాసుర హస్తం

**హామీలు అమలు చేయని పక్షంలో కేసిఆర్ కు పట్టిన గతి కాంగ్రెస్ కు పడుతుంది**

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**

**ఆర్ఆర్ చౌరస్తా నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు భారీ బైక్ ర్యాలీ**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కాంగ్రెస్ ఆరు అబద్దలు అరవై ఆరు మోసలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆర్ఆర్ చౌరస్తా నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన భహిరంగ సభలో ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతు..గత ప్రభుత్వం టిఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో ప్రజలు గోస పడి మార్పు కోసం అని కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు నమ్మి ప్రజలు అధికారం కట్ట బెడితే అధికారంలోకి రాగానే 100 రోజుల్లో అమలు చేస్తానన్న గ్యారంటీలు, హామీలు ఏడాది పాలన పూర్తి అవుతున్న ఒక్క గ్యారంటీ పూర్తిగా అమలు చేసిన పాపాన పోలేదన్నారు. కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి, నియంతల వ్యవహారించి దశబ్ది ఉత్సవాలు జరిపితేనే ప్రజలు తగిన బుద్ధి చెప్పి ఫామ్ హౌస్ కి పరిమితం చేసిరు అని ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి పోయినోడి జుట్లనుండి తెలిండని ఏడాదికే విజయోత్సవాలు అని ప్రజాధనం వృధా చేయడం మొదలు పెట్టిండు అన్నారు. దశబ్ది ఉత్సవాలకు సారూను, కారును ఇంటికి పంపిన ప్రజలు, ఈ విజయోత్సవాలకు మీద, రేవంత్ ను హస్తం పార్టీని బొంద పెట్టడం ఖాయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఉన్న హిందూ దేవుళ్ళ పై ప్రమాణం చేసి ఆరు గ్యారంటీలు, ఐదు డిక్లరేషన్లు, 420 హామీలలో మీరు 100 రోజుల్లో అమలు చేస్తానన్నా గ్యారంటీలు, హామీలు ఒక్కటి కూడా పూర్తిగా అమలు కాలేదని, ఏడాది పాలన తెలంగాణ భవితవ్యం అంధకారంలో నెట్టపడిందని అన్నారు. విజయోత్సవాలు ఎవరి కోసం నిర్వహిస్తున్నారో, ఏ వర్గం ప్రజలు ఉత్సవలలో పాల్గొనాలో? ప్రజా ధనన్ని ఎందుకు వృధా చేస్తున్నారో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. రైతు భరోసా కింద రైతులకు, కౌలు రైతులకు 15 వేలు, రైతు కూలీలకు 12 వేలు, ఎకరానికి 15000, ఎక కాలంలో 2 లక్షల రుణమాఫీ కాలేదని రైతులు ఉత్సవాలు చేయాలా అని ప్రశ్నించారు. మహిళలకు 2500, కల్యాణ లక్ష్మీ / షాది ముబారక్ ఆడబిడ్డలకు తులం బంగారం, చదువుకునే ఆడపిల్లలకు ఎలక్ట్రిక్ స్కూటి ఇవ్వలేదని ఉత్సవాలలో పాల్గొనలా..? అని ప్రశ్నించారు. అవ్వ, తాతలకు 4 వేల పెన్షన్, నిరుద్యోగులకు 4 వేల నిరుద్యోగ భృతి, ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చారని యువత ఉత్సవాలు చేయాలా అని నిలదీశారు. గత రెండు రోజుల కింద కాంగ్రెస్ మోసలకు నిరసనగా 28 రోజుల విజయోత్సవాలకు 28 ప్రశ్నలతో భహిరంగ లేఖ రాస్తే ముఖ్యమంత్రి సమాధానం లేదని కాని ఇక్కడ ఉన్న స్థానిక నాయకుల పాయంట్లు తడుస్తున్నాయన్నారు. దమ్ముంటే ముఖ్యమంత్రి రేవంత్ వస్తాడో.. ఇంచార్జ్ మంత్రి వస్తాడో చర్చకు రమ్మని ఎమ్మెల్యేగా తను కాంగ్రెస్ ఏడాది పాలన 6 అబద్దాలు, 66 మోసాలను బయట పెట్టడానికి సిద్ధం ఉన్నానని సవాల్ చేసారు. ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు కాంగ్రెస్ నాయకుల అవినీతి అక్రమాలు సాగవు,సాగనివ్వను అని హెచ్చరించారు. నియోజకవర్గం అభివృద్ధికి తను ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నానని దానికోసమే నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు కేంద్ర సహాయ, సహకారంతోనే రాబోయే రోజుల్లో ఇందూర్ ను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ నాయకత్వం గల్లీ నుంచి ఢిల్లీ వరకు అయోమయంలో పడ్డారని, మోదీ నాయకత్వంలో బిజెపి హావకు హస్తం నేతలు ఆగం అయితుండ్రని, దానికి మొన్న జరిగిన మహారాష్ట్రలో ఎన్నికలే ఉదాహరణ అన్నారు. కాంగ్రెస్ అంటే ఆపన్న హస్తం కాదు అది భాస్మాసుర హస్తం అని ప్రజలు తెలుసుకుంటుండ్రు అని, ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీని స్థానిక, కార్పొరేషన్ ఎన్నికల్లో బొంద పెట్టడం ఖాయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా సోయి తెచ్చుకొని పాలన పైన దృష్టి పెట్టాలని ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ డిమాండ్ చేసారు. లేదంటే కెసిఆర్ కు పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా ఆధ్వర్యంలో అంబేద్కర్ కు నివాళి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించి మనకు ఇచ్చినటువంటి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అట్టడుగు కులాలు అనుభవిస్తున్న అణిచివేతను గ్రహించి వాటి నుంచి విముక్తి పొందడం కోసం తన జీవితాన్ని త్యాగం చేసి ఈరోజు భారత దేశంలో మహిళలు సమాజంలో సగంభాగం అని అన్నారు. మహిళలు చదువుకుంటే భారతదేశాన్ని తీర్చిదిద్దుతారని మహిళలకు ఓటు హక్కు ఉంటే సమాజాన్ని పరిపాలించాల్సిన నాయకుల్ని వారే ఎన్నుకుంటారని, పార్లమెంటులో 50 శాతం మహిళలు ఉండాలని, తాను ఎదుర్కొన్న అవమానాన్ని అవహేళనన్ని ఏ అట్టడుగు కులాల వాళ్ళు ఎదుర్కోవద్దని తన జీవితాన్ని త్యాగం చేసి అందించిన భారత రాజ్యాంగాన్ని కొంతమంది తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సినటువంటి బాధ్యత భారతీయులందరికీ పైన ఉంది అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు జిల్లా అధ్యక్షురాలు అనిత, జిల్లా కమిటీ సభ్యులు వనజ, మాధవి పాల్గొన్నారు.

## పోలీసులపై దాడిచేసిన వ్యక్తికి మూడేళ్లు జైలు శిక్ష..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో గత సంవత్సరం మిర్చి బండి నిర్వాహకుడైన రవీందర్ ను రౌడి షీటర్ అబ్దుల్ డబ్బుల గురించి తనను వేధిస్తున్నాడని 100 డైల్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు.పోలీస్ కానిస్టేబుల్ సంజీవ్, బాలాజీ లు సంఘటన స్థలానికి చేరుకొని అబ్దుల్ ను సముదాయించే ప్రయత్నం చేశారు. అబ్దుల్ సంజీవ్, బాలాజీలపై దాడిచేసి గాయ పరిచాడు. కానిస్టేబుల్ బాలాజీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి సీఐ ప్రేమ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఎస్ఐ నరేష్ చార్జీషీటు దాఖలు చేశారు. కేసును అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ డాక్టర్ పల్నాటి సమ్మయ్య పోలీస్ ల తరపున సాక్షులను విచారించారు. కేసులో వాదోప వాదాలు విన్న తర్వాత బోధన్ అదనపు సెషన్ కోర్టు న్యాయమూర్తి దేవన్ అజయ్ కుమార్ శుక్రవారం నిందితుడు అబ్దుల్ కు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించడంతోపాటు 100 రూపాయల జరిమానా విధించారు. జరిమాన చెల్లించని పక్షంలో ఒక నెల సాధారన కారగార శిక్ష అనుభవించాలని తీర్పు వెల్లడించారని పట్టణ సీఐ వెంకట్ నారాయణ తెలిపారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తాలో ధర్నా చౌక్ లో రిలే నిరసిన దీక్షలు ప్రారంభమయ్యాయి.తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని సమగ్ర శిక్షలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పాలు డిమాండ్ లు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని, మరణించిన ఉద్యోగ కుటుంబాలకు 20 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ లకు 12 నెలల వేతనం ఇవ్వాలని, 61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షలు రిటైర్మెంట్ బెన్ఫిట్ గా చెల్లించాలన్నారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కే. రాజు మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపెందర్, కోశాధికారి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, గౌరవాధ్యక్షుడు అశ్రఫ్ అలీ, అంజయ్య, అంబదాస్ రావు, గంగమని, యూసుఫ్ అలీ, గిరీష్, నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మద్దెలమ్మ దేవాలయ నిర్మాణానికి భూమి పూజ



టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

నారాయణపురం పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో పద్మశాలీల ఆరాధ్య దేవత అయి నటువంటి శ్రీ శ్రీ మద్దెలమ్మ దేవస్థాన నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో అధ్యక్షులు సురపెల్లి జనార్ధన్,ఉపాధ్యక్షులు దువ్వ అంజయ్య, కార్యదర్శి వంగరి రఘు,కోశాధికారి దోర్నాల బిక్షమయ్య, సభ్యులు సూరపల్లి వెంకటేశం (లఫ్లీ),పగిడిమర్రి విష్ణు,గంజి వేణు,సోలాపురం నారాయణ,విడం జనార్ధన్,దోర్నాల శ్రీను,సింగం కృష్ణ,పద్మశాలి కులస్తులు,తదితరులు,పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి



టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

సంస్థాన్నారాయణపుర్ మండల కేంద్రానికి చెందిన ఈసం గాలయ్య- పెంటమ్మ కుమారుడు సాయికిరణ్ - నవీన ల వివాహానికి హాజరైను నూతన వధూవరును ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, నారాయణ పురం మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, మహేశ్వరం విగ్నేశ్వర్,మహేశ్వరం స్వామి, మారగోని శంకర్ గౌడ్,ఈసం శివ బన్నీ తదితరులు పాల్గొన్నారు

# రహదారిపై బ్రిడ్జి పనులను అడ్డుకొన్న గ్రామస్తులు..







టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

గ్రామానికి ప్రధాన రహదారిపై ఉన్న బ్రిడ్జి పనులను ఆర్ బి అధికారులు, కాంట్రాక్టర్ ఇష్టరాజ్యంగా నిర్మాణం చేపడుతున్నారని, గతంలో వెడల్పుగా ఉన్న రోడ్డును ప్రస్తుతం ఇరుకుగా నిర్మాణం చెపడుతున్నారని ఆరోపిస్తూ గ్రామస్తులు పనులను నిలిపివేయాలని కోరారు.ఈ మేరకు శుక్రవారం ఎడపల్లి మండలంలోని బ్రాహ్మణ్ పల్లి గ్రామంలో గ్రామ ప్రధాన రహదారిపై గతంలో ఉన్న వంతెన శితిలావస్థకు చేరుకోవడంతో గ్రామస్తులు మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యేకు విన్నవించారు.దీంతో నూతన బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు కాగా శుక్రవారం పనులు ప్రారంభించారు.అయితే ఈ పనులు సక్రమంగా లేవని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పనులు నిలిపివేశారు.దీంతో ఆర్ అండ్ బీ డిఈ రామ్మోహన్ అక్కడికి చేరుకొని పనులు పరిశీలించారు.గతంలో వెడల్పుగా ఉన్న వంతెనను ఇరుకుగా నిర్మిస్తున్నారని, గతంలో ఉన్న పైపులు అమ్ముకొన్నారని గ్రామస్తులు డిఈకి విన్నవించారు.దీంతో స్పందించిన డిఈ నిబంధనల మేరకు పనులు జరుగుతున్నాయని, గ్రామస్తుల అభ్యర్థనను ఉన్నతధికారులకు దృష్టికి తీసుకెళతనని హామీ ఇచ్చారు.

## ఎడపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రంజిత్...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లిమండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రంజిత్ ఎన్నికయ్యారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో రంజిత్ అధ్యక్ష పదవికి పోటీపడ్డారు.ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ కమిటీ బుధవారం ప్రకటించిన ఫలితాల్లో ఆయన గెలిచినట్లు ప్రకటించింది.ఈ సందర్భంగా.. అధ్యక్షుడు రంజిత్ కు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు,కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు జడ్.పి.హెచ్.ఎస్ తొర్లికొండ విద్యార్థులు

**సాఫ్ట్ బాల్ టోర్నీకి నిత్య, సరిత, పవన్**

**బేస్ బాల్ టోర్నమెంట్ కు సంధ్య**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



తెలంగాణ రాష్ట్ర స్థాయి బేస్బాల్, సాఫ్ట్బాల్ టోర్నమెంట్ కు జిల్లా పరిషత్ హై స్కూల్ తొర్లికొండ విద్యార్థులు ఎన్నికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గంగ మోహన్ తెలిపారు.ఈనెల 7 నుంచి 9 వరకు జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల ఆర్మూర్ క్రీడా మైదానంలో జరగనున్న 68వ రాష్ట్ర స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ అండర్ 17 పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ విద్యార్థులు బాలికల విభాగంలో సాంబార్ నిత్య శ్రీ, గేడం సరిత, బాలుర విభాగంలో జక్కం పవన్ ఎంపికయ్యారు. అలాగే ఈనెల 7 నుంచి 9 వరకు జగిత్యాల జిల్లాలో జరిగే రాష్ట్ర మహిళల సీనియర్ బేస్ బాల్ పోటీలలో పాఠశాల విద్యార్థిని గడ్డం సంధ్య జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి ఎం. శ్రీనివాస్ రాష్ట్ర పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర పోటీలలో రాణించి జాతీయ పోటీలలో ఎంపిక కావాలన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన జిల్లా ఎస్టీ మోర్చా బిజెపి నాయకులు

**పార్టీ కండువాతో ఆహ్వానించిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎస్టి మోర్చా అధ్యక్షుడు బాదావత్ కిసాన్ నాయక్, బాణావత్ రాయల్, బాణావత్ రామ్ సింగ్, భగవత్ రమేష్, బాదావత్ రాయల్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ డిసిఎంఎస్ ప్రెసిడెంట్ సాయిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొల్లసాని శ్రీనివాస్, ప్రొఫెసర్ విద్యాసాగర్, పిఎస్ సిఎస్ చైర్మన్ రామచందర్ గౌడ్, కుమార్, యూత్ కాంగ్రెస్ నరేష్, వైస్ చైర్మన్ తిరుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హెూంగార్డ్ రఖీబ్‌కి కానిస్టేబుల్ డే సందర్భంగా సన్మానం

టైమ్స్ అఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన రాఖీ వృత్తిరీత్యా హెూంగార్డ్ ఇతనికి శాలువాతో సన్మానం చేశారు రహీమ్ షరీఫ్,ముస్లిం నాయకులు.ఈ కార్యక్రమంలో,రహీం షరీఫ్,ఈసా ఖాన్,ఆశం,వార్డు నెంబర్ అడ్డు, వాజిత్,ఇసుబ్ భాయ్,అష్మ,నిజం భాయ్,షేక్ ఫలిజ్,తదితరులు, పాల్గొన్నారు.



TIMES OF VARTHA (07-12-2024)MADKA_times of varha main (13-2).qxd 12/7/2024 6:34 AM Page 5



## అంబేద్కర్ దార్శనికత మహోన్నతం



### నేతకాని మహర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సునార్కర్ రాంబాబు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

దేశంలో ఆర్థిక,సామాజిక, రాజకీయ, సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా, సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడంలో బాబాసాహెబ్ అంబేద్కర్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైనదని నేతకాని మహర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సునార్కర్ రాంబాబు తెలిపారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు సునార్కార్ రాంబాబు జిల్లా కేంద్రమైన మంచిర్యాల ఐబీ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని ప్రతి ఒక్కరు స్మరించుకోవాలన్నారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు.

# ఓపెన్ యూత్ విభాగంలో రాళ్లబండిదే విజయం

### అత్యధికంగా 9 వేలు పైచిలుకు ఓట్లతో గెలుపు

### త్వరలోనే యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు

### అభినందించిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, డీసీసీ అధ్యక్షురాలు సురేఖ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో జిల్లా నుండి రాళ్లబండి విజయ్ కుమార్ విజయ దుందుభి మోగించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోటీ చేసిన ఆయన అత్యధికంగా 9 వేల 355 పైచిలుకు ఓట్ల సాధించి, భారీ మెజారిటీ సాధించారు. ఈ సందర్భంగా విజయ్ ని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. అదేవిధంగా పార్టీ కార్యకర్తలు, ఆయన అనుచరులు హర్షం వ్యక్తం చేశారు. కొన్ని సంవత్సరాలుగా విజయ్ కుమార్ చేసిన సేవా కార్యక్రమాలే ఈ పదవి రావడానికి దోహదం చేశాయని చెప్పవచ్చు. సేవా కార్యక్రమాలతో ముందుకు ఈసందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ, సేవా కార్యక్రమాలతో ప్రజలతో మమేకమవుతూ ముందుకు వెళుతున్నానని తెలిపారు.కరోనా సమయంలో చాలా నిరుపేద కుటుంబాలకు ఆయన నిత్యావసర సరుకుల పంపిణీ చేశానని, మున్సిపల్ కార్మికులకు మాస్క్ లు, శానిటైజర్లు, హ్యాండ్ గ్లౌజ్ లు అందజేశానని, వీటితో పాటు రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. నిరుపేద కుటుంబాల ఆడపిల్లల పెళ్లికి పుస్తె, మెట్టెలు అందించి, వారికి అండగా నిలిచానన్నారు. చలికాలం దుప్పట్ల పంపిణీ, ట్రైబల్ ఏరియాల్లో పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగులు అందజేయడం తోపాటు, అనాథ పిల్లలకు, రోడ్లపై బిచ్చగాళ్లకు అన్నదాన కార్యక్రమం నిర్వహించానన్నారు. కాగా రేవంతన్న యువ సావధాన్ అని కార్యక్రమం పేరిట యువకులను ఒక సేవ మార్గంలో నడిపించుటకు చాలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు.

## పారదర్శకంగా క్వార్టర్ల కౌన్సెలింగ్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఏరియాలోని ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపు కొరకు సింగరేణి ఎన్సీడబ్ల్యుఏ ఉద్యోగులకు పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించినట్లు సింగరేణి ఏరియా ఎస్ఓటు జీఎం విజయ్ ప్రసాద్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ లు తెలిపారు. శుక్రవారం ఏరియాలోని సిఈఆర్ క్లబ్లో క్వార్టర్ల కొరకు దరఖాస్తు చేసుకున్న కార్మికులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఏరియాలో ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపు కొరకు మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాలకు 99 క్వార్టర్ లను ప్రకటించగా, వీటికి 130 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించి,సీనియార్టీ ప్రకారం 29 మంది ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించడం



జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఐఈడి డిజిఎం రాజన్న, డివైపిఎం మైత్రేయ బంధు, ఏరియా పర్సనల్ విభాగం కార్యాలయ సూపరింటెండెంట్ రాజలింగు, సిబ్బంది, ఎస్ అండ్ పిసి సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లుకై సైకిల్ యాత్ర

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రస్తుతం జరగనున్న పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర చేపట్టారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తాలో శుక్రవారం సైకిల్ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ యాత్ర మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తా నుండి ప్రారంభమై జిల్లాలోని లక్షెట్టిపేట్ మండలం ఊత్కూరు చౌరస్తా వరకు కొనసాగుతుందని తెలిపారు. బీసీ సంఘాల ప్రధాన డిమాండ్ అయిన, బీసీల ఉద్యమమైన, బిసి రిజర్వేషన్ల బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి, బీసీల చిరకాల ఆంక్షలు నెరవేర్చాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటుతున్న బీసీ డిమాండ్లు పరిష్కారం కాకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య దేశమని గొప్పగా చెప్పుకుంటున్న దేశంలో బీసీలు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని తెలిపారు. పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో బీసీలకు సమాన అవకాశాలు కనిపించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు దేశంలో, రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా ఉద్యమాలు నడుస్తున్నాయని గుర్తు చేశారు. దేశ జనాభాలో పది శాతంతో, రాష్ట్ర జనాభాలో ఏడు శాతం ఉన్న అగ్రవర్ణాలు, అగ్రకుల చేతిలో ఉన్న పార్టీలు, దేశాన్ని రాష్ట్రాన్ని గత 75 సంవత్సరాలుగా పాలిస్తున్నాయని, దేశ జనాభాలో 60 శాతం, రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్న బీసీలు రాజ్యాధికారానికి ఆమడ దూరంలో ఉన్నారన్నారని ఆరోపించారు. పార్లమెంట్లో ప్రాతినిధ్యం వహిస్తున్న 36 పార్టీల నుండి 32 పార్టీలు బీసీ రిజర్వేషన్ బిల్లుకు అనుకూలంగా ఉన్నాయని, అదేవిధంగా 9 రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీలో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపిన, ఇప్పటికి పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు.




ఇప్పటికైనా బీసీ ల న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని, సమక్షంలో బిజెపి ప్రభుత్వాన్ని బీసీ సమాజం ముందు దోషాలుగా నిలబెడతామని తెలిపారు. ఈ సైకిల్ యాత్రలో శాఖపూరి, గుమ్ముల శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షుడు నైనెల్ల నరసయ్య, శాఖపూరి భీమ్సేన్, శాఖపురం కోటేశ్వరరావు, గుమ్ముల లింగయ్య, వడ్డేపల్లి మనోహర్, గుండోజు రమేష్, కీర్తి బిక్షపతి, రాసమల్ల రాజేశ్వరి, అంకం సతీష్, రామగిరి రాజన్న చారి, ఆరే వెంకటస్వామి, నగునూరి లక్ష్మణ్, బండ సతీష్ లు పాల్గొన్నారు.

## సమానత్వం సామాజిక న్యాయం సాధించడమే అంబేద్కర్ కు నిజమైన నివాళి

### సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 86వ వర్ధంతి సందర్భంగా నిజాంబాద్ జిల్లా పులాంగ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సమానత్వం సామాజిక న్యాయం సాధించటమే అంబేద్కర్కు నిజమైన నివాళి అని పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాతగా, ప్రపంచ మేధావిగా కొనియాడుతున్న గొప్ప సామాజిక వేత్త, సమాజానికి అందించి కుల, మత, లింగ, భాష, ప్రాంతీయ భేదాలకు స్వస్తి పలికించిన మహా మేధావి అని కొనియాడారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి సంవత్సరాలు దాటిపోతున్న కుల వివక్ష, మత విద్వేషాలు పెరుగుతుండడం పాలకవర్గాల వైఖరి కారణం అని అన్నారు. అంటరానితనం, మత భావాలతో దేశం అభివృద్ధి చెందదని అన్నారు. తరతరాలుగా నిమ్న వర్గాల ప్రజలు, కార్మికులు ఆధిపత్య వర్గాలకు సేవలు చేస్తూ అనేక కష్టాలు, ఒడిదుడుకులు అన్నారు. అణగారిన కులాల ప్రజలు, కార్మికులు, కర్షకులు ఐక్య ఉద్యమాల ద్వారా తమ హక్కులు సాధించుకోవడమే అంబేద్కర్‌కు నివాళులు అర్పించడం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కటారి రాములు, రాజయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో జీవనం కొనసాగించాలి

### పేదలకు దుప్పట్లు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగిస్తూ, ఆయన స్ఫూర్తితో జీవనం కొనసాగిం చుకోవాలని మా ఊరి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండి ఇబ్రహీం, అధ్యక్షులు పెద్ది రాజన్న, నాయకులు నాగుల నారాయణలు సూచించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మా ఊరి సేవా సంఘం ఆధ్వర్యంలో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చలి తీవ్రత దృష్ట్యా అంబేద్కర్ సంఘం జిల్లా నాయకుడు నాగుల దశరథం సహాయంతో సంఘం ఆధ్వర్యంలో పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

## రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కి ఘన నివాళులు

### నారాయణపురం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త -
మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్



అంటరానితనం వివక్షలపై అలుపెరగని పోరు చేసినయోధుడు, సమ సమాజం కోసం పోరాడిన ధీరుడు... ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగం రచించిన న్యాయ కోవిదుడు.. భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలు స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించిన నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, ఈ యొక్క కార్యక్రమంలో యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందుల బాలకృష్ణ, కార్యదర్శి ఏపూరి సతీష్, నారాయణపురం మాజీ సర్పంచ్ కొన్ రెడ్డి నరసింహ, మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్,నారాయణపురం గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు ఎర్రోళ్ల కృష్ణ,నోముల మాధవరెడ్డి, మాజీ ఎంపిటిసి బెల్లంకొండ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని ఫిల్టర్ బెడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యమై, పిల్లల విద్య అభివృద్ధికై నిస్వార్థంగా సేవలు అందించిన బదిలీ అయిన ఉపాధ్యాయులు జగదీశ్వర్ గౌడ్, సోము, సుగుణ లకు పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి ఎస్ శ్రీనివాస్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పద్మజ లు హాజరై, ఉపాధ్యాయులను అభినందిస్తూ, వారు చేసిన సేవలను పని చేసిన విధానాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసచారి, ఉపాధ్యాయులు ఇన్నారెడ్డి, ఉమాదేవి, బీమ్ పుత్ర శ్రీనివాస్, రవి ,పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## భద్రత పక్షోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియాలో డిసెంబర్ 9 నుండి డిసెంబర్ 19 వరకు నిర్వహించబోయే 55వ భద్రత పక్షోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఏరియా జీఎం జి దేవేందర్ సూచించారు. శుక్రవారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఏరియా జీఎం జి దేవేందర్ అధ్యక్షతన సేఫ్టీ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పక్షోత్సవాలను విజయవంతంగా చేయాలని ఏరియా అధికారులు, ప్రాజెక్ట్ అధికారులు, ఏజెంట్లు, గని మేనేజర్లు, సేఫ్టీ అధికారులు, ఎలక్ట్రికల్ సేఫ్టీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పక్షోత్సవాల్లో చేపట్టబోయే కార్యక్రమాల గురించి అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి రవీందర్, ఏరియా అధికారులు, ప్రాజెక్ట్ అధికారులు, ఏజెంట్లు, గని మేనేజర్లు, సేఫ్టీ అధికారులు, ఎలక్ట్రికల్ సేఫ్టీ అధికారులు పాల్గొన్నారు.

## సైన్స్ ప్రాజెక్ట్ లో రాణించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

నేషనల్ స్పేస్ సొసైటీ, అమెరికాకు చెందిన నాసా అనుబంధంతో ప్రతి సంవత్సరం అంతరిక్షం పై ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్న సైన్స్ ప్రాజెక్ట్ లో శ్రీ చైతన్య విద్యార్థులు రాణించాలని జిల్లా సైన్స్ అధికారి మధు ఆకాంక్షించారు. జిల్లాలోని మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీ నగర్ బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు శుక్రవారం పాఠశాలలో సైన్స్ ప్రాజెక్టు సంబంధించిన నిర్వాహకులు పంపిన కిట్లను ఆయన విద్యార్థులకు పంపిణీ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేషనల్ స్పేస్ సొసైటీ, అమెరికాకు చెందిన నాసా అనుబంధంతో ప్రతి సంవత్సరం అంతరిక్షంపై ప్రపంచవ్యాప్తంగా సైన్స్ ప్రాజెక్టులను ఆహ్వానిస్తారని, ఇందులో భాగంగా పాఠశాలలకు చెందిన 25 మంది విద్యార్థులు మూడు ప్రాజెక్టుల సిద్ధం చేశారని తెలిపారు. భూమిపై ఉనికి లేనప్పుడు అంతరిక్షంలో ఎలా జీవించాలనే అంశంపై విద్యార్థులు ప్రాజెక్టును సిద్ధం చేశారన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులు సిద్ధం చేసిన విద్యార్థులను తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జోన్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అరవింద్, తెలంగాణ అకాడమిక్స్ హెడ్ జయరాజ్, పాఠశాల ప్రిన్సిపాల్ ఆయుబ్, మంచిర్యాల జోన్ కోఆర్డినేటర్ నాగరాజు, డీన్ ప్రియాంక, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# బోర్లంలో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్స్వాడ గ్రామీణ మండలం బోర్ల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎన్ .సాయిలు ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలువేసినివాళులర్పించిన దళిత సంఘాల నేతలు. అనంతరంరెండు నిమిషాలు మౌనం పాటించి ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయనను స్మరించుకుంటూ గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బోర్లం గ్రామం అంబేద్కర్ సంఘ అధ్యక్షులు సాయిలు దళిత పెద్దలు నేరె నర్సిములు,మన్నె విట్టల్ ,మన్నె చిన్న సాయిలు, వెంకట రత్నం ,జగ్గా ఆనంద్, డాక్టర్ సాయిలు, నాగభూషణం, రాజ్ కుమార్, కల్లూరి రాజారాం, పోతురాజ్ సాయిలు ,అనిష్, సభ్యులు,దళిత సంఘాల నాయకులు, యువకులు, ప్రజలు, పాల్గొన్నారు.



### దేశాయి పేట్ గ్రామంలో...

బాన్సువాడ గ్రామీణ మండలం దేశాయి పేట్ గ్రామంలో శుక్రవారం డా. బీ ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు దేశాయిపేట్ బిచ్కుంద ప్రశాంత్కుమార్ .ఈకార్యక్రమంలో జంగంసాయిలు, సంతోష్,సాయిలు,రాములు, సైదయ్య అజయ్య, సంఘంనాయకులుపాల్గొన్నారు. .

# మనోవికాస్ పాఠశాలలో పండ్ల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని సింగరేణి మనోవికాస్ పాఠశాల విద్యార్థులకు ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల శంకర్ మాట్లాడుతూ, అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్ ఆదేశాల మేరకు అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశామని తెలిపారు. అంబేద్కర్ స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానం సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ల లక్ష్మణ్, ఎండి మతిన్ ఖాన్ లు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ప్రజలందరూ ఐక్యంగా , అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని మండల తహశీల్దార్ సతీష్, పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు పిలుపునిచ్చారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన వర్ధంతి వేడుకలకు వారు ముఖ్యఅతిథులుగా హాజరై,జెండా ఆవిష్కరణ చేసి,జ్యోతి ప్రజ్వల చేసి,అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. దళిత సంఘాల నాయకులు పాల్గొని, అంబేద్కర్ కు నివాళులు అర్పించారు.

# జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించిన పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని వ్యవసాయ సలహా దారులు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు ప్రారంభించారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న 350 ప్రభుత్వ, ప్రైవేట్ పాట శాలల విద్యార్థులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు 600 ప్రాజెక్ట్స్ చుయించారు. ప్రాజెక్ట్స్ గురించి విద్యార్థులు వివరించారు.నాయకులు,అధికారులు ప్రాజెక్ట్స్ ను సందర్శించారు. సైన్స్ అనేది మంచికి పని చేస్తుంది మరి చెడుకు కూడా పని చేస్తుందని అన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి.వర్షం ఎప్పుడు వస్తుంది వాత వరణం ఎలా ఉంటుంది అనీ మంచికి పని చేస్తుంది.బాంబులు తయారు చేసి యుద్దాలు చెయ్యడానికి చెడుకు పని చేస్తుందన్నారు.మనం సైన్స్ ను మంచి కి వాడుకోవాలని తెలిపారు.విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, ప్రతిభను వెలికితీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు. విద్యార్థుల ప్రయోగాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, డీఈవో రాజు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ గంగాధర్, ఎంఈవోనాగేశ్వరరావు, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కుశాల్, తపస్ జిల్లా కార్యదర్శి సంతోష్, పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడు నార్ల అరుణ్, ఖలేఖ్ ,కృష్ణారెడ్డి, నార్ల సురేష్, ఎజాజ్, తదితరులు, పాల్గొన్నారు.

# సింగరేణి అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణిలో పనిచేసే ప్రతి ఉద్యోగి తమ యొక్క హాజరు శాతాన్ని పెంచుకోవాలని, భూగర్భ గనులలో హాజరు శాతాన్ని పెంచి సింగరేణి అభివృద్ధికి ప్రతి ఒక్క ఉద్యోగి అధికారి పాటుపడాలని సింగరేణి ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్ సూచించారు. పట్టణంలోని సిఈఆర్ క్లబ్లో ఏరియాలోని కాసీపేట 1,2 గనులలో కనీసం వంద మాస్టర్లు చేయని గైర్హాజరు ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణిలో ఉద్యోగం రావడం అదృష్టమని, గతంలో మన తల్లిదండ్రులు ఉద్యోగం చేసే సమయంలో ఉన్న పరిస్థితులు సింగరేణిలో ప్రస్తుతం లేవని తెలిపారు. భూగర్భ గనులలో హాజరు శాతాన్ని పెంచి, సింగరేణి అభివృద్ధికి ప్రతి ఒక్క ఉద్యోగి, అధికారి పాటుపడాలని సూచించారు. సింగరేణి కల్పిస్తున్న సదుపాయాలు మరెక్కడా లేవని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఇప్పటినుండి అయినా ఉద్యోగులు ప్రతినెలా తప్పకుండా 20 మాస్టర్లు చేయాలని తెలిపారు. నేటి కౌన్సిలింగ్ కు 250 మంది గైర్హాజరు ఉద్యోగులకు గాను 100 మంది గైర్హాజరు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సింగరేణి ఏరియా ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ జయవాణి, డివైపిఎం విశ్రాంత్, ఏఐటియుసి నాయకులు బానయ్య, సింగరేణి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో సామాజిక సమానత్వం కోసం ముందుకు సాగాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి :-



రాజ్యాంగ నిర్మాత,భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలు సాధ్యమయ్యే వరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని, సామాజిక సమానత్వం కోసం ముందుకు సాగాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డా. ఉదారి చంద్రమోహన్ గౌడ్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి నేతకాని మహార్ జిల్లా అధ్యక్షుడు సునార్కర్ రాంబాబు తో కలిసి పూలమాలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం చంద్రమోహన్ గౌడ్ మాట్లాడుతూ, అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం దేశానికి స్వాతంత్ర్యం, సమానత్వం, న్యాయాన్ని అందించిందని, కానీ కొన్ని దుష్టశక్తులు ఈ రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నాలు చేస్తున్నాయని, ఇది మన సమాజం సాధించిన పురోగతికి పెద్ద సవాల్ అవుతుందని తెలిపారు. అందరూ కలిసికట్టుగా రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ నాయకులు శ్రీశైలం శేఖర్, వంశీ, సమీర్, నేతకాని మహార్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు జుమ్మిడి గోపాల్ లు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ కల్పించడమే షీ టీం కర్తవ్యం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ఆకతాయిల ఆట కట్టించి, మహిళలకు రక్షణ కల్పించడమే షీ టీం కర్తవ్యమని షీ టీం సభ్యులు తెలిపారు. జిల్లాలోని ఇటిక్యాల జెడ్పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ, పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పిస్తూ, మహిళలు ఏదైనా సమస్య వస్తే, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదు పై తక్షణమే షీ టీం పోలీసులు స్పందించి, సంబంధిత విభాగాలకు సమాచార అందజేయడం ద్వారా ఫిర్యాదు చేసిన మహిళకు షీ టీం బృందాలు సహాయం చేస్తాయని తెలిపారు. ఆకతాయిల నుండి మరీ ఇతర వేధింపులకు గురవుతున్న మహిళలు ఫిర్యాదు చేయాలంటే షీ టీం నెంబర్ 6303923700 ను సంప్రదించాలని, అదేవిధంగా అత్యవసర సమయంలో డల్ 100కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు కానిస్టేబుల్ శ్రావణ్ కుమార్, మహిళా కానిస్టేబుల్ జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మందుబాబులకు జైలు శిక్ష

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




ఇటీవల జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణ ట్రాఫిక్ సిఐ బి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహణలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిలో 8 మందికి జైలు శిక్ష విధించడంతో పాటు మరో 10 మందికి ట్రాఫిక్ విధులు నిర్వహించాల్సిందిగా కోర్టు తీర్పు ఇచ్చిందని మంచిర్యాల ట్రాఫిక్ సిఐ బి సత్యనారాయణ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహణలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిని శుక్రవారం కోర్టులో హాజరు పరచగా వారికి మంచిర్యాల సెకండ్ అడిషనల్ జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే నిరోషా ఎనిమిది మందికి వారం రోజులు జైలు శిక్ష, పదిమందికి ట్రాఫిక్ విధులు నిర్వహించాల్సిందిగా శిక్ష విధిస్తూ, తీర్పును వెల్లడించిందని తెలిపారు. వాహనదారులు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య కోరారు. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని రాముని చెరువు కట్ట పైన కల వాకర్స్ రీడింగ్ ఆవరణలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు చింతకింది రమేష్, బూర్ల జ్ఞాని, కార్యదర్శి పుప్పిరెడ్డి రామిరెడ్డి, కార్యవర్గ సభ్యులు, సలహాదారులు డాక్టర్ త్రినాధరావు, ఓడ్డే రాజమౌళి, వేముల వీరస్వామి, కృష్ణారెడ్డి, కాటం లక్ష్మణ్, రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జి సత్యనారాయణమూర్తి, జి రాజారాం, సింగరేణి మాజీ జిఎం కే గురువయ్య, దాసరి వెంకటేశ్వర్లు, దండే మధు, తిరుపతి రెడ్డి, మార్కండేయులు, పర్వతాలు యాదవ్, పాయల మల్లన్న, డిప్యూటీ తహశీల్దార్ అంజన్న, మల్లేష్ లు పాల్గొన్నారు.

# అంబేద్కర్ 68వ వర్ధంతి ఘనంగా నివాళులు అర్పించిన ఇంచార్జి బండి రమేష్

### పాల్గొన్న జీవిఆర్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సతీష్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



స్వశక్తితో దేశం గర్వించే స్థాయికి ఎదిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సేవలు సదాస్మరణీయమని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మూసాపేట వై జంక్షన్ లోని ఆయన విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి రమేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఎలాంటి సౌకర్యాలు లేని సమయంలో కృషి పట్టుదల తో రాజ్యాంగం రాసే స్థాయికి, కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగిన అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సంజీవరావు, మైఖేల్, శివ చౌదరి ,రమణ , రేష్మ తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులు క్షణికావేశాలకు లోను కాకూడదు






### మత్తు పదార్థాల జోలికి అసలు వెళ్లకూడదు

### మొబైల్ ఫోన్లకు బానిసలు కాకూడదు

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

పిట్లం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో జిల్లా మానసిక వైద్యాధికారి డాక్టర్ జీ రమణ శుక్రవారం రోజు కామారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల పిట్లం యందు మానసిక ఆరోగ్య కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రోహిత్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మానసిక వైద్య నిపుణులు డాక్టర్ జి. రమణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయ్యామని, తక్కువ మార్కులు వస్తున్నాయని, సమాజంలో అవహేళనకు గురవుతున్నామని క్షణికావేశాలకు లోనయ్యి ఆత్మహత్యలు చేసుకోవద్దని భవిష్యత్తులో చాలా రకాల అవకాశాలు ఉంటాయని అందుకు తగు విధంగా మానసిక పరిపక్వతతో తయారవ్వాలి సూచించారు. అంతేకాకుండా ఈ వయసులో మత్తుపదార్థాల జోలికి అస్సలు వెళ్లకూడదని, మొబైల్ ఫోన్ వినియోగం ఎక్కువగా చేయకూడదని, అవసరమైనంత మేరకు మాత్రమే మొబైల్ వాడకం జరపాలని కానీ వాటికి బానిస కావద్దని తెలిపారు.ఇటీవల ఆత్మహత్యలు పెరుగుతున్న క్రమంలో జరిపిన సర్వేల్లో ఇవే విషయాలు స్పష్టం చేశాయని ఈ యుక్త వయస్సులో ప్రేమలకు సైతం తావివ్వొద్దని అవి ఆకర్షణ మాత్రమేనని, ఈ వయస్సులో వచ్చే కొద్దిపాటి ఆలోచనలు మాత్రమేనని, ఆ ఆలోచనలను పక్కకు పెడుతూ చదువుపై దృష్టి పెట్టి లక్ష్యానికి చేరువ కావాలని అన్నారు. తల్లిదండ్రులు, అధ్యాపకులు చెప్పిన మాటలను వినాలని మానసిక అనారోగ్యానికి గురి కావద్దని తెలిపారు. అలాగే ఎవరికైనా మానసిక ఆందోళనకు గురవుతే నేరుగా టోల్ ఫ్రీ నెంబర్ 14416కి కాల్ చేసి సందేహాలను నివృత్తి చేసుకుంటూ మానసిక ఆరోగ్యం పై దృఢత్వాన్ని పెంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ డాక్టర్ రాహుల్ కుమార్, అధ్యాపకులు నరేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
07-12-2024


# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:





బాన్సువాడ నియోజక వర్గంలో పలు వివాహాల కు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించిన రాష్ట్ర వ్యవసాయసలహాదారులు, బాన్సువాడ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు ,మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. బోధన్ కొత్త రమాకాంత్ ఫంక్షన్ హాల్‌లో బాన్సువాడ కులకర్ణి చంద్రకాంత్ రావు కుమారుడు గౌతమ్ సాగర్ వివాహానికి హాజరై నూతన వధూ వరులు గౌతమ్ సాగర్,వైష్ణవి లను ఆశీర్వదించారు.వర్ని విఎంఆర్ గార్డెన్స్ లో వర్ని మండలం జలాల్పూరు నరేడ్ల గోవర్ధన్ కుమారుడు స్వప్నిల్ వివాహానికి హాజరై నూతన వధూ వరులు స్వప్నిల్,రమ్య లను ఆశీర్వదించారు. వర్ని సీసీడీ ఫంక్షన్ హాల్ లో వర్ని మండలం జాకొర మొగులగౌండ కూతురు అలేఖ్య వివాహానికి హాజరై అలేఖ్య,దినేష్లనుఆశీర్వదించారు వర్ని మండలం మల్లారం లో మల్లారం పోగుల నాగేష్ గౌడ్ కుమారుడు బాలకృష్ణ గౌడ్ వివాహానికి హాజరై నూతన వధూ వరులు బాలకృష్ణ గౌడ్,గాయత్రి లను ఆశీర్వదించారు. ఈ వివాహ శుభ కార్యాలలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కి ఘన నివాళులర్పించిన పోచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఆర్థికవేత్త,న్యాయ కోవిదుడు,రాజనీతిజ్ఞుడు,అంటరానితనం,కుల వివక్షలపై అలుపెరగని పోరాటం చేసిన భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బాన్సువాడ అంబేద్కర్ చౌరస్తాలో ఆ మహనీయుని విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ఆగ్రోస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ ,ప్రజాప్రతినిధులు, నాయకులు,అంబేద్కర్ సంఘం సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

# బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్స్వాడ నియోజకవర్గంలోని బాన్సువాడ పట్టణ కేంద్రంలో డిసెంబర్ 6 బీ ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల రాజు బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసినివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో బాన్స్వాడ మున్సిపాల్ చైర్మన్ జంగం గంగాధర్ , సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి , ఎజాజ్ , బాన్స్వాడ మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు , కార్యకర్తలు, ఉన్నారు.

# అంబేద్కర్‌కి ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు...




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మాసాని శేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం ఉపాధ్యక్షు ప్రతాప్ సింగ్ రాథోడ్, మల్లూర సాయిలు, బాడి సీను, లయక్, నసీ మోద్దీన్, అహ్మద్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్ రాథోడ్, మొగులయ్య, పాల్గొన్నారు.

# బాన్సువాడలో ఘనంగా దళిత సంఘం నాయకుడు బంగారు మైసయ్య పెళ్లిరోజు వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య- గంగామణి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారి నివాసం దుర్కి లో శుక్రవారం దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపినబాన్సువాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నేర్రె నర్సింలు, అంబేద్కర్ సంఘంజిల్లా ఉపాధ్యక్షులుగైని రవి,అంబేద్కర్ సంఘం డివిజన్ ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు, అంబేద్కర్ సంఘం మండలం ఉపాధ్యక్షులు మాదరి శివయ్య,దేశాయిపేట్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు న్యాలకంటి గంగాధర్, బోర్లం మాల మహానాడు అధ్యక్షులు డాక్టర్ సాయిలు, అంబేద్కర్ సంఘం నాయకులు మన్నె నాగభూషణం, జగ్గ ఆనంద్ కుమార్, పోతురాజు సాయిలు,తదితరులు, పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికై బంద్‌ను విజయవంతం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త- జాజిరెడ్డిగూడెం



ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికై నేడు జరిగే బంద్‌ను విజయవంతం చేయాలని జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని అర్వపల్లి కేంద్రంలో ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టి.యు నాయకులు పోలేబోయిన కిరణ్ మాట్లాడాతూ రవాణా రంగంలో పనిచేస్తున్న డ్రైవర్లకు ఉద్యోగ భద్రత లేదు.ఉపాధి గ్యారెంటీ లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికై కార్మికుల ఉద్యమించాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిన అమలు లేదు. కరోనా కాలంలో ఆటో ,క్యాబ్ కార్మికుల కుటుంబాలకు పరిస్థితి మరింత దయనీయంగా మారింది. పట్టణాలను వదిలి గ్రామీణ ప్రాంతాలకు తరలి వెళ్లారు. మూడు సంవత్సరాలు కరోనా కాలంలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులలో కుటుంబాలను పోషించుకున్నారు. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం 2019 లో మోటార్ వాహన చట్టం తెచ్చి మోటార్ కార్మికులను మరింత ప్రమాదంలో నెట్టింది. రవాణా కార్మికులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని పని చేయాలి. వీరికి సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయలేదు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో, క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి ₹12,000. ఇస్తామని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. అధికారాన్ని చేపట్టిన సంవత్సర కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తో ఆటో, క్యాబ్ డ్రైవర్లకు జీవనోపాధిని కోల్పోయింది. తమ కుటుంబాలను పోషించుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ప్రభుత్వం సంవత్సరానికి 12000. ఇస్తామన్న హామీతో పాటు ఉచిత బస్సు పథకం తో నష్టపోతున్న ఆటో ,క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాలని కోరుతూ రేపు రాష్ట్ర వ్యాప్త బంద్ కి కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ బంద్ కి అన్ని రకాల ప్రజలు, కార్మికులు, రైతులు, ప్రయాణికులు సహకరించి బంద్ ను విజయవంతం చేయాలనీ అన్నారు.ఈ సందర్భంగా వారి డిమాండ్లు ఆటో,క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి 15000. ఇవ్వాలి.ఆటో అండ్ రవాణ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఆటో కార్మికులకు తర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలి. యాక్సిడెంట్ బీమాను రూపాయలు 10 లక్షలకు పెంచి సాధారణ మరణాలకు వర్తింప చేయాలి. కేంద్ర ప్రభుత్వ తీసుకొచ్చిన 2019 మోటారు వాహనాల చట్టాన్ని రద్దు చేయాలి. రాష్ట్రంలో ఆటో డ్రైవర్లకు ఆటో లకు, క్యాబ్ ల కు పార్కింగ్ స్థలాలు ఇవ్వాలిని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు పల్లెర్ల సోమన్న ,ఉమేష్ నవీన్, ఈదుల సంతోష్, సోమనర్సయ్య, అంజయ్య, అకి రెడ్డి రాములు, సోము సురేష్, కృష్ణ, బొర్రా రాజు, చింటు, ప్రశాంత్,సాయిని అనిల్, కోమరి అంజయ్య, బోద్రబోయిన సోమనర్సు తదితరులు పాల్గొన్నారు.

# నూతన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లకు సన్మానం

## యూత్ కాంగ్రెస్‌లో గెలుపొందిన ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్‌కు ఘన సన్మానం

### తుంగతుర్తి మండల నాయకులు బొంకూరి జెలంధర్



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డి గారిని వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న గారిని నూతనకల్ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అశోక్ గారిని తుంగతుర్తి మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బొంకూరి రంజిత్ గారిని, బొంకూరి జలంధర్ గారు సన్మానం చేయడం జరిగింది. వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ మండలం నాయకులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కిషన్ రావు గారు, డిసిజిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు గారు, మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ గారు, తుంగతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు గారు, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాఅధ్యక్షులు మాచర్ల అనిల్ గారు,గానుగుబండ మాజీ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి,గారు కలకోట్ల మల్లేష్ గారు దేవాలయ మాజీ చైర్మన్ ముత్యాల వెంకన్న గారు,మండల నాయకులు రాములు గారు,మంగళపల్లి నాగరాజు గారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,పులి ముత్తయ్య గారు,తూర్పు గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు సుధాకర్ గారు, రిటైర్డ్ హెచ్ఎం గారు మిట్ట గడుపులో పురుషోత్తం గారు,మరికంటి అశోక్,గారు,కొండగడుపుల నవీన్ గారు, బొంకూరి వెంకన్న గారు దంతాలపల్లి మనోజ్,గారు, జలగం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావికి ఘన నివాళి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ కు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన వర్ధంతిని పురస్కరించుకొని రాష్ట్ర రాజధానిలోని ట్యాంక్ బండ్ పై గల అయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కట్కూరి మల్లేష్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. డిసెంబర్ 6న ఒక మహనీయున్ని కోల్పోయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరెల్లి మల్లేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాదేపురం గంగారాం, నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో అభివృద్ధి సాధించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



రాజ్యాంగ స్ఫూర్తి తో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలని యంపిడిఓ ఆంజనేయులు, యస్ఐ యాదా వెందర్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని పల్లెల పరివర్తన సొసైటీ చైర్మన్ లక్ష్మణ్ పల్లెల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68 వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశం కోసం దేశ ప్రజల కోసం అహర్నిశలు శ్రమించి రాజ్యాంగాన్ని రచించి ప్రతి ఒక్కరి కి విద్యా వైద్య ఆరోగ్య.ఆర్థిక. రాజకీయ స్వాతంత్ర్యాన్ని అందించటం జరుగిందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను దుర్వినియోగం చేయవద్దని కోరారు.ఈ కార్యక్రమం లో పరివర్తన సొసైటీ గౌరవ అధ్యక్షులు పల్లెల రాము, జిల్లా ఏ ఐ డబ్ల్యూ ఈ సి చైర్మన్ డి చిరంజీవి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బొక్క ఉపేందర్ రెడ్డి, గడ్డం రామ్ రెడ్డి , మాజి ఉప సర్పంచ్ డి.రాములు గ్రామ పంచాయితీ కార్యదర్శి బక్కయ్య ఎల్ యన్ రాజు బొడ్డు సాలయ్య ,నర్సయ్య, డి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాబా సాహెబ్ అంబేద్కర్‌కు ఘనమైన నివాళులు

## తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)


నూతనకల్ మండల కేంద్రం లో భారత రాజ్యాంగ నిర్మాత గౌరవ శ్రీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 68వ, వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి వారు మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య సౌధానికి రాజ్యాంగంతో ప్రాణం పోసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని వారు అన్నారు. ప్రపంచ దేశాలకె దీక్షుతి గా నిలిచిన భారత రాజ్యాంగం అని ఈ సందర్భంగా తెలియజేశారు. రిజర్వేషన్ ఫలాలతో ఈరోజు గ్రామ పంచాయతీల నుండి ఎమ్మెల్యేలు గా ఎంపీలుగా రాష్ట్ర పరిపాలనలలో భాగస్వాములై ఉన్నారంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే స్వాధ్యమైంది అన్నారు.

# స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి

## ఓటర్ల జాబితా పరిశీలకులు సురేంద్రమోహన్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:





ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2025లో భాగంగా పొరపాట్లకు తావు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని ఓటర్ల జాబితా పరిశీలకులు సురేంద్ర మోహన్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, ఉట్నూర్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, శ్రద్ధా శుక్లా, మంచిర్యాల, బెల్లంపల్లి, ఆసిఫాబాద్ ఆర్డిఓ లు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, లోకేశ్వర్రావు, చెన్నూర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి చంద్రకళ, భైంసా ఆర్డిఓ లతో కలిసి ఈఆర్ఓ లు, ఎఈఆర్ఓ లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా పరిశీలకులు మాట్లాడుతూ, జనవరి 1,2025 నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని, ఓటర్ల జాబితా రూపకల్పనలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, జాబితాలో రెండు,మూడు ఎపిక్ కార్డులు కలిగిన, చిరునామా మారిన, మరణించిన వారి వివరాలు మార్పులు, సవరణలు, తొలగింపులపై ప్రత్యేక దృష్టి సారించాలని, భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒకే కుటుంబానికి సంబంధించి కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా జాబితా రూపొందించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేయాలన్నారు. భారత ఎన్నికల సంఘం ఓటు నమోదు చేసుకునేందుకు జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 లను ప్రామాణికంగా తీసుకుంటుందని, ప్రజలందరికీ తెలిసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఫారం 6, 7, 8 లతో నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల కొరకు అందిన దరఖాస్తులను భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి, తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాబితా నుండి తొలగింపులు, మరణించిన వారి వివరాలు తొలగించే సమయంలో నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి, సంబంధిత ధృవపత్రాలను పరిశీలించి, చర్యలు తీసుకోవాలని సూచించారు. జాబితాలో నూతన ఓటరు నమోదు, తొలగింపులకు సంబంధించి టాప్-20 పోలింగ్ కేంద్రాల వివరాలను పునఃపరిశీలించాలని, ఎపిక్ కార్డుల ప్రింట్ సంబంధిత అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఫారం 6, 7, 8 లతో అందిన దరఖాస్తులు, అభ్యంతరాలను డిసెంబర్ 24 లోపు పరిష్కరించడం జరుగుతుందని, జనవరి 1, 2025న తుది జాబితా ప్రచురణ కొరకు ఎన్నికల సంఘం అనుమతి పొంది, 6న తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ముసాయిదా జాబితా ప్రకారం 3 లక్షల 23 వేల 278 మంది పురుషులు, 3 లక్షల 29 వేల 924 మంది మహిళలు, 45 మంది ఇతరులు, 39 మంది ఎన్ఆర్ఐ, 684 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, జిల్లాలో ఎన్నికల నిర్వహణ కొరకు 747 పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని వివరించారు. ఎస్ఎస్ఆర్-2025 కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
07-12-2024
8

## మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘనంగా నివాళి

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు సమాంతర న్యాయం జరగాలనే ఉద్దేశంతో ఆయన చేసిన కృషి అమోఘమని ఆయన ఓ సామాజిక దార్శనికుడని మాల మహానాడు మండల అధ్యక్షుడు బడుగు శంకర్ అన్నారు. శుక్రవారం బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పునస్కరించుకొని చంద్రుగొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేటి కాలం అంబేద్కర్ యుగం, అంబేద్కర్ జీవన గాథలు వ్యక్తిత్వ నిర్మాణ శిల్పం లో దాగి ఉందన్నారు. సమాజంలో తాడిత, పీడిత, వెనుకబడిన తరగతుల ప్రజల హక్కుల రక్షణ కోసం ఆయన భారత రాజ్యాంగంలో చట్టాల రూపంలో పొందుపరిచారన్నారు. దాని ద్వారానే ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, మంగయ్య, పోతురాజు, రాయి రాజా, రాజారావు, బాలకృష్ణ, గణేష్, నరేందర్, వినోద్, నాగబాబు, దాస్, అరవింద్, వంశీకృష్ణ, చరణ్, అఖిల్, సాయి, ప్రభాస్, తదితరులు పాల్గొన్నారు.

## మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా తోమాటి నవీన్ రెడ్డి

ఉపాధ్యక్షులుగా జంగం రాజేష్




టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా తోమాటీ నవీన్ రెడ్డి మధిర నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా జంగం రాజేష్ ఎన్నిక కావడం పట్ల శుక్రవారం డిప్యూటీ సీఎం కార్యాలయంలో అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క వారిని అభినందించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. .ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ కార్యదర్శులు సెక్రటరీలు మండల మరియు యూత్ కాంగ్రెస్ గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విజయ గణపతి దేవాలయంలో ధ్వజస్థంభ ప్రతిష్ట పూజా

పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం బేగంపేట్ డివిజన్ లోని విజయ గణపతి దేవాలయ కమిటీ చైర్మన్ రాకేష్ దంపతుల ఆహ్వానం మేరకు దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజస్థంభ ప్రతిష్ట పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ విజయ అంటే విజయం సాధించడమని అర్థమని, ఈ రూపంలో వినాయకుడిని కొలిస్తే భక్తులకు ఎదురే ఉండదని అంటారని, అనుకున్న పనులు ఎటువంటి ఆటంకాలు ఎదురవకుండా చక్కగా పూర్తయిపోతాయని అన్నారు. అలాగే, ఈ రూపంలోనున్న వినాయకుడిని కొలిస్తే బాధల నుంచి తక్షణ ఉపశమనం లభిస్తుందన్నారు. బుద్ధికి, సిద్ధికి నాథుడని, సకల విఘ్నాలకి వినాయకుడు అధినాయకుడని, చదువు, జ్ఞానానికి, విజయానికి ప్రతీకగా, వరసిద్ధప్రదాత వినాయకుడన్నారు. వినాయకుడి కృప ప్రజలపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, శ్రీనివాస్ రెడ్డి, నరేష్, ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఈగ మల్లేశం

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

నూతన వధూవరులను కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ఆశీర్వదించారు. శుక్రవారం జఫర్ ఘడ్ మండల మాజీ ఎంపీపీ కట్ట మనోజ్ రెడ్డి కుమార్తె రాధ-అవినాష్ ల వివాహం హనుమకొండలోని వడ్డేపల్లి పీజీఆర్ గార్డెన్స్ లో జరిగింది. ఈ వేడుకకు కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి దీవించారు. అనంతరం వివాహ వేడుకకు హాజరైన పలువురు నేతలు మల్లేశంను మర్యాద పూర్వకంగా కలిశారు.



# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి..

అంబేద్కర్ ప్రజా సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పెద్దేటి జ్యోతి..


టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఈ దేశం సమగ్ర అభివృద్ధి, సామాజిక సమానత్వం సాధించాలి అంటే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అంబేద్కర్ ప్రజా సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పెద్దేటి జ్యోతి పిలుపునిచ్చారు. అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని శంషాబాద్ మండలం, జూకల్ గ్రామంలో ఆ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జ్యోతి మాట్లాడుతూ ఈ దేశంలో బడుగు బలహీన వర్గాల వారికి స్వేచ్ఛాయుత జీవనం గడిపేందుకు అవకాశం కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సామాజిక అసమానతలను నిర్మూలించి, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పించాలని ఆయన జీవితాంతం పోరాడారని తెలిపారు. ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన గొప్ప దిశాలి అన్నారు. ఆ రాజ్యాంగం కల్పించిన హక్కుల వల్లనే ప్రతి ఒక్కరికి విద్యా, ఉపాధి, రాజకీయ రంగాలలో చోటు లభించిందని తెలిపారు. సామాజిక ఆర్థిక రుగ్మతలు తొలగిపోయి దేశం అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలంటే అంబేద్కర్ ఆలోచన విధానం ఒక్కటే మార్గమని అన్నారు. కావున ఆయన మార్గాన్ని యువత అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సవితారాణి, గీత, అంబేద్కర్ ప్రజా సంఘం నాయకులు కత్తుల సంపత్, కోడూరి శ్రీకాంత్, పవన్, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు





టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద శుక్రవారం నాడు జరిగిన అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తుంగతుర్తి శాసనసభ్యులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు. అనంతరం ఈ సందర్భంగా మందుల సామెల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల ప్రకారమే ఈరోజు దేశంలో రాష్ట్రంలో దళిత, గిరిజనులు, బడుగు బలహీన అన్ని వర్గాల వారికి విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించబడ్డాయనున్నారు.ఆ రిజర్వేషన్ల ఆధారంగానే ఎంతోమంది రోజు చట్ట సభలతో పాటు ఉద్యోగాలలో ఉన్నారని, సమాజంలో కుల,మత, వర్గ, లింగ విభేదాలు లేకుండా మనుషులందరూ సమానమే అని తన జీవితకాలమంతా పోరాడని ఆయన చెప్పారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్, మున్సిపల్ అధ్యక్షులు వీరేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకర జనార్ధన్, మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య, మాజీ ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు కందుకూరు అంబేద్కర్,నాయిని కృష్ణ, ఫతేపురం సుధాకర్, భాస్కర్ నాయక్, తిరుమణి యాదగిరి, కిస్ట నాయక్ ,రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి

కేయూ పాలక మండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి

టైమ్స్ఆఫ్ వార్త-హనుమకొండ:



మానసిక దివ్యాంగులకు అన్ని హక్కులు ఉంటాయని, దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కేయూ పాలక మండలి సభ్యురాలు, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్ పర్సన్ డాక్టర్ కే.అనితా రెడ్డి అన్నారు. అంతర్జాతీయ వికలాంగుల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం హన్మకొండలోని రోహిణి కాలేజీ ఆఫ్ నర్సింగ్ లో మల్లికాంబ మనో వికాస కేంద్రం నిర్వాహకురాలు బండా రామలీల మానసిక దివ్యాంగుల సమస్యలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనురాగ్ సొసైటీ చైర్ పర్సన్, కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యురాలు డాక్టర్ కె.అనితా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులకు సమాజంలో కావాల్సిన గుర్తింపు, వారికి అవసరమైన నర్సింగ్ సేవలను ఈ పిల్లలకు ఏవిధంగా అందించాలని వివరించారు. రోహిణి కాలేజీ ఆఫ్ నర్సింగ్ వారు మల్లికాంబ సంస్థకు రూ.5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ వసుధ, సుధాకర్, మధు, మల్లికాంబ సంస్థ నిర్వాహకులు ప్రొఫెసర్ పద్మ, కళ్యాణ్, సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నివాళులు అర్పించిన కార్పొరేటర్ రోజా దేవి రంగారావు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో గల రిక్షాపుల్లర్స్ కాలనీలో స్థానిక నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు,కార్పొరేటర్ మాట్లాడుతూ నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ తన జీవితకాలం చేసిన పోరాటం మరువలేనిదని అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా తెలిసిపోతుందని దళితులు మహిళలు కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడాయన అని అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుందికాబట్టి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచంలో ఎత్తైన 125 అడుగుల విగ్రహాన్ని పెట్టి సచివాలయానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడం జరిగింది ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెసిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించి కావున ఆ ఉద్దేశం తోటి అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించకుండా బిఆర్ఎస్ నాయకులు నివాళులు అర్పించడానికి వస్తుంటే రాకుండా హౌస్ అరెస్టులు చేయిస్తున్నాడు దాన్నిబట్టి రేవంత్ రెడ్డి కి అంబేద్కర్ మీద ఎంత గౌరవం ఉందో తెలుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర రావు,ఉద్యమకారులు మాచర్ల భద్రయ్య , సీనియర్ నాయకులు ఆంజనేయులు, కొండలరావు,బాబు, రమేష్, విద్యాసాగర్, జగన్, ప్రవీణ్, వెంకటేశ్వరరావు, కర్ణాకర్, వెంకన్న, రవీందర్, కె.వి రావు, కిరణ్, కృష్ణ, బాబు, రాములు, మధు, రవి, జై తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద మనసు చేసుకుని నిరుపేద కాలనీలు ఎంచుకుని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

మై హెల్త్ హాస్పిటల్‌లో నూతన కార్డియాలజీ అడ్వాన్సుడు క్యాతలాబ్‌లను ప్రారంభించిన మాధవరం కృష్ణారావు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కే.పి.హెచ్.బి కాలని ఒకటవ రోడ్డులోని మై హెల్త్ హాస్పిటల్ లో నూతంగా ఏర్పాటు చేస్తునటువంటి కార్డియాలజీ విభాగంతో పాటు గా అడ్వాన్సుడు క్యాతలాబ్ సర్వీసులను ఎమ్మెల్సీ నవీన్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. అనంతరం కార్డియాలజీ విభాగాన్ని క్యాతలాబ్ పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తూ అందరికీ అందుబాటులో ఉండే విధంగా గుండెకు సంబంధించిన పరికరాలను అమర్చుకోవడం సంతోషకరమని అదేవిధంగా పెద్ద మనసు చేసుకుని ఆసుపత్రులు నిరుపేద కాలనీలు ఎంచుకుని ఉచిత శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యం అందించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. అనంతరం మై హెల్త్ హాస్పిటల్ సీఈఓ కృష్ణ చైతన్య మాట్లాడుతూ నూతన టెక్నాలజీతో కార్డియాలజీ, అడ్వాన్సుడు క్యాతాల్యాబ్ సర్వీసులు అందిస్తామని గత నాలుగు సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తూ పేదవాళ్ళకి మంచి కే.పి.హెచ్.బి లో అందరికి అందుబాటులో ఉండే విధంగా సౌకర్యాలు కల్పిస్తూ మరో మెట్టు అధిగమించి కార్డియాలజీ విభాగం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ , డాక్టర్ పునీత్ జూపల్లి , డాక్టర్ జయంత్ రెడ్డి , డాక్టర్ ప్రేమ్ కుమార్ , డాక్టర్ నాగచైతన్య, జిఎం అన్వేష్, పాలమూరు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు...

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
07-12-2024


# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి
టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఇతర దళిత సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు
టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలలు వేసి ఇవాళ లభిస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు, ఇతర మహిళ నాయకులు.
టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు తంగళ్లపల్లి రవికుమార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూలమాలలువేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం.
టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

## టెస్కాబ్ చైర్మన్ మార్నేనిని కలిసిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దిలీప్ రాజ్



టైమ్స్ఆఫ్ వార్త-హన్మకొండ:

టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావును వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ కలిశారు. నూతనంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా కేఆర్ దిలీప్ శుక్రవారం హన్మకొండలోని డీసీసీ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవిందర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా దిలీప్ రాజ్ ను చైర్మన్ రవిందర్ రావు శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి, బొమ్మినేని రాకేష్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ఆవుల పవన్ కల్యాణ్, ఐనవోలు, వర్ధన్నపేట మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి సుధీర్, పత్రి బాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దిలీప్ రాజ్‌కు ఘన సన్మానం

### సన్మానించిన వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన కేఆర్ దిలీప్ రాజ్ ను వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు మరుపట్ల సాయి, ల్యాబర్తి కాంగ్రెస్ నాయకులు బత్తిని రాజబాబు (చిన్న)లు శుక్రవారం హనుమకొండలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా పుష్ప గుచ్చం అందజేసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో యువతకు పెద్దపీట వేయడం పార్టీ భవిష్యత్తుకు శుభశూచకం అన్నారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేసిన యువతకు పార్టీ పదవుల్లోనూ, ప్రభుత్వంలోనూ భాగస్వాములను చేయడం ద్వారా భవిష్యత్ యువ కార్యకర్తల్లో స్ఫూర్తిని నింపుతుందని అభిప్రాయ పడ్డారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్న క్రమంలో ఆయన దేశవ్యాప్తంగా పార్టీలో యువరక్తాన్ని నింపేలా చేస్తున్న కృషి యావత్ యువతను ఆకర్షించేలా ఉందని అన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ పీసీసీ అధ్యక్షుడుగా భాద్యతలు చేపట్టిన నాటి నుండి నేడు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వరకు యువతకు ప్రాధాన్యతనిస్తూ పార్టీని బలోపేతం చేయడం వలనే ఈ రోజు పార్టీ మరింత బలంగా మారిందని పేర్కొన్నారు. నూతనంగా వరంగల్ అర్బన్ అధ్యక్షుడిగా ఎన్నికైన దిలిప్ రాజ్ యువ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి యువ కార్యకర్తలకు అండగా ఉండి ముందుకు నడిపించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్ కోరారు.

## రాజరాజేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయ హుండీని లెక్కించారు. శుక్రవారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామ శివారు ఆఖేరు వాగు ఒడ్డున వెలసిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానము హుండీ లెక్కింపును ఆలయ కార్య నిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వర్ రావు, ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో లెక్కించారు. ఈ సందర్బంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వర్ రావు మాట్లాడుతూ ఆలయ హుండీని లెక్కింపు చేయగా రూ. 25,500 రూపాయల ఆదాయం వచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మైదం బుచ్చిమల్లు, సభ్యులు తాళ్లపల్లి శ్రీనివాస్, సట్ల చంద్రమౌళి, సమ్మెట రాజు, గడ్డం సమ్మయ్య, గుంటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకులో బంగారం ఎత్తుకెళ్లిన దొంగల ముఠా అరెస్ట్

### చోరీకి పాల్పడిన యూపీ, మహారాష్ట్రకు చెందిన ఏడుగురు ముఠా సభ్యులు

### పోలీసుల అదుపులో ముగ్గురు, పరారీలో ప్రధాన నిందితుడు సహ నలుగురు

### కోటి 80 లక్షల విలువ గల 2కిలోల 520గ్రాముల బంగారం, కారు, పదివేలు నగదు స్వాధీనం

### వెల్లడించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ






టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

గత నెల 18వ తేది అర్ధరాత్రి రాయపర్తి మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంక్‌లో దోపిడికీ పాల్పడిన ఉత్తరప్రదేశ్, మహరాష్ట్రకు చెందిన ఏడుగురు సభ్యుల ముఠాలోని ముగ్గురు దొంగలను వరంగల్ పోలీసులు అరెస్టు చేయగా, ప్రధాన నిందితుడితో సహా మరో నలుగురు నిందితులు ప్రస్తుతం పరారీలో వున్నారు. పోలీసులకు పట్టుబడిన నిందితుల నుండి పోలీసులు సుమారు ఒక కోటి ఎనబై లక్షల నాలగువేల రూపాయల విలువ గల రెండు కిలోల 520 గ్రాముల బంగారు అభరణాలు, ఒక కారు, పదివేల రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం పోలీసులు అరెస్టు చేసిన వారిలో 1.అర్షాద్ అన్సారీ, తండ్రి పేరు అన్సారీ ఆహ్మద్, వయస్సు 34, షేహవాజ్‌పూర్, బుడాన్ తాలుకా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం. 2.షాఖీర్‌ఖాన్ ఆలియాస్ బోలెఖాన్, తండ్రి పేరు నవాబ్ ఖాన్, వయస్సు 28, బుడాన్ తాలుకా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం. 3.హిమాన్షు బిగాం చండ్ జాన్వర్, తండ్రిపేరు బిగాం చంద్, వయస్సు 30, మోటల గ్రామం, తాలుకా, బుల్దనా జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు కాగా, ప్రస్తుతం పరారీలో వున్న నిందితుల వివరాలు: మహమ్మద్ నవాబ్ హసన్, తండ్రి పేరు జకీర్ అలీ, వయస్సు 39, కక్రలా గ్రామం, బదౌన్ జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం. 2.అక్షయ్ గజానన్ అంబోర్, తండ్రి పేరు గజానన్, వయస్సు 24, సైగావ్ గ్రామం, చికిల్లి తాలుకా, మహరాష్ట్ర. 3.సాగర్ భాస్కర్ గోర్, తండ్రి భాస్కర్ గోర్, వయస్సు 32, పున్కె మోటాల గ్రామం, బుల్దానా జిల్లా, మహరాష్ట్ర. 4.సాజిద్ ఖాన్, తండ్రిపేరు జకీర్ అలీ ఖాన్, వయస్సు 35, కక్రలా గ్రామం, బదాయు జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించబడ్డారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ వివరాలను వెల్లడిస్తూ ప్రస్తుతం పోలీసులు అరెస్టు చేసిన ముగ్గురు నిందితులతో పాటు, పరారీలో మరో నలుగురు నిందితులు ఏడుగురు సభ్యులు ముఠాగా ఏర్పాడ్డారు. పరారీలో వున్న ప్రధాన నిందితుడు మహమ్మద్ నవాబ్ హసన్ కొద్ది రోజుల క్రిందట ఉత్తరప్రదేశ్ నుండి వచ్చి రాష్ట్రంలో మారుమూల ప్రాంతాల్లో వుండే బ్యాంక్‌లు, బ్యాంక్ భద్రత ఏర్పాట్లపై రెక్కీ నిర్వహించాడు. అనంతరం నిందితుడు ఉత్తర ప్రదేశ్, మహరాష్ట్రలకు చెందిన మిగితా నిందితులతో కలిసి హైదరాబాద్‌కు చేరుకున్నారు. వ్యాపారం ముసుగులో ఒక ఇంటిని అద్దెకు తీసుకున్నారు. ఈ ముఠా ముందుగా గూగుల్ ద్వారా మారూమూల ప్రాంతాల్లోని బ్యాంకుల సమాచారాన్ని సేకరించడం జరిగింది. సేకరించిన సమచారంలో నిందితులు వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ఎస్‌బిఐ బ్యాంక్ చోరీ అనువైనదిగా గుర్తించి, ఈ బ్యాంక్‌లో చోరీ చేసేందుకు ఈ ముఠా సిద్ధపడ్డారు. ఈ చోరీలో భాగంగా నవంబర్ 18తేది అర్ధరాత్రి తెల్లవారితే 19 తారీకున నిందితులు హైదరాబాద్ నుండి నిందితుల్లో ఒకడ్కైన హిమాష్న డ్రైవింగ్ చేస్తున్న ఒక కారులో రాయపర్తి గ్రామ శివారు ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం కారును తిరిగి తెల్లవారుజామున నాలుగు గంటలకు రమ్మని కారుని వెనక్కి తిప్పి పంపారు. అనంతరం మిగితా అరుగురు నిందితులు పంట పొలాల ద్వారా రాయపర్తి కేంద్రంలోని ఎస్‌బిఐ బ్యాంక్ దక్షిణ భాగానికి రాత్రి 11 గంటలకు చేరుకొని అక్కడ వున్న కిటీకిని నిందితులు తొలగించి బ్యాంక్ లోనికి చోరబడిన ఈ ముఠా సభ్యులు ముందుగా బ్యాంక్ సెక్యూరిటీ అలారంతో పాటు, సిసి కెమెరాల వైర్లను నిందితులు కట్ చేసి ఇద్దరు నిందితులను తొలగించిన కిటీకి వద్ద కాపలాగా వుంచి ప్రధాన నిందితుడితో సహ మరో నలుగురు నిందితులు బ్యాంక్ స్ట్రాంగ్ రూం తాళాలు పగులగొట్టి, స్ట్రాంగ్ రూంలో వున్న మూడు లాకర్లను ఈ ముఠా తమ వెంట తెచ్చుకున్న గ్యాస్ కట్టర్లను వినియోగించి లాకర్లను కట్ చేసి అందులోవున్న సూమారు రూ.13కోట్ల 61లక్షల రూపాయల విలువ గల బంగారు అభరణాలను వారి వెంట తెచ్చుకున్న సంచుల్లో వేసుకొని వారి వెంట తెచ్చుకున్న గ్యాస్ సిలిండర్ ఇతర స్వామగ్రిని బ్యాంక్‌లో వదిలి వేయడంతో పాటు అక్కడి నుండి వెళ్ళే ముందుగా సిసి కెమెరాల సంబంధించిన డివిఆర్‌ను ఈ ముఠా ఎత్తుకెళ్లారు. చోరీ అనంతరం నిందితులు వచ్చిన కారులో తిరిగి హైదరాబాద్ కిరాయి తీసుకున్న ఇంటికి చేరుకొని నిందితులు చోరీ సొత్తును ఏడు సమాన వాటాలుగా పంచుకున్నారు. నవంబర్ 19వ తేదిన నిందితులు మూడు బృందాలు విడిపోయిన మహరాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌కు తిరిగివెళ్ళిపోయారు. ఈ భారీ చోరీపై అప్రమత్తమైన వరంగల్ కమిషనరేట్ పోలీసులు వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ నేతృత్వంలో వర్ధన్నపేట ఏసిపి నర్సయ్య, సిసిఎస్ ఏసిపి భోజరాజు, నర్సంపేట ఏసిపి కిరణ్‌కుమార్‌ల అధ్వర్యంలో పదికి పైగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకొని నిందితులను పట్టుకోవడ కోసం ఈ ప్రత్యేక పోలీస్ బృందాలు దేశంలోని వివిధ ప్రాంతాల్లో నిఘా పెట్టి నిందితుల కదలికలపై ఎప్పటికప్పుడు సమచారాన్ని సేకరించి ముగ్గురు నిందితులను గుర్తించి వారిని అరెస్టు వారి నుండి చోరీ సోత్తున స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ భారీ చోరీని అతి స్వల్పకాలంలో చేధించడంతో పాటు చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం ప్రతిభ కనబరిచిన వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసిపిలు నర్సయ్య, భోజరాజు, కిరణ్‌కుమార్, ఆత్మకూర్, రఘునాథ్‌పల్లి, సిసిఎస్, వర్ధన్నపేట, పాలకుర్తి, నర్మెట్ట, టాస్క్‌ఫోర్స్, పోలీస్ కంట్రోల్ రూంకు చెందిన ఇన్స్‌స్పెక్టర్లు సంతోష్, శ్రీనివాసరెడ్డి, బాలాజీ వరప్రసాద్, శివకుమార్, రఘుపతి రెడ్డి, శ్రీనివాస్‌రావు, మహెందర్ రెడ్డి, అబ్బయ్య, పవన్‌కుమార్, విశ్వేశ్వర్, ఏఏఓ సల్మాన్‌పాషాతో పాటు ఎస్ఐలు, ఇతర దర్యాప్తు పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

## మృతుని కుటుంబానికి పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా ఆర్థిక సహాయం

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



మృతుడి కుటుంబానికి వర్ధన్నపేట పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా ఆర్థిక సహాయం అందజేశారు. వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామానికి చెందిన పంతంగి సురేష్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, మాజీ జడ్పీటిసి మార్గం బిక్షపతి, మాజీ సర్పంచ్ ముత్యం సంపత్ లతో కలిసి సురేష్ భౌతిక దేహాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డా.బిఆర్ అంబేడ్కర్ కు ఘన నివాలి

### మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అద్యక్షులు మైస ఉపేందర్

టైమ్స్ఆఫ్ వార్త-హనుమకొండ:

హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని రాపాకుపల్లిలో భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతినీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అద్యక్షులు మైస ఉపేందర్ పాల్గొని, మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి భారతదేశంలో అన్ని సామాజిక వర్గాలకు సమానంగా హక్కులు కల్పించారు. అంబేద్కర్ ఆశయాలను ఆలోచనలను మన భావి తరాలకు తెలియజేసే దిశగా మనమందరం కృషి చేయాలని, అంబేద్కర్ మనందరికీ దిక్సూచిగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందుకూరి వినోద జయేందర్ గౌరవ అద్యక్షులు అంబేద్కర్ యువజన సంఘం అద్యక్షులు కందుకూరు ప్రబాకర్, ప్రసాద్, రమేష్, చింత రణధీర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
07-12-2024


## ఇల్లందలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



### నివాళులు అర్పించిన పలు రాజకీయ పార్టీల నాయకులు

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

మండలంలోని ఇల్లంద గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని పలు రాజకీయ పార్టీల నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట పిఏసిఎస్ ఛైర్మన్ రాజేష్ ఖన్నా, మాజీ జడ్పీటీసీ మార్గం భిక్షపతి, సామాజిక కార్యకర్త మోడెం కుమారస్వామి, అఖిల పక్ష నాయకులు, తుల్ల కుమారస్వామి, పోశాల వెంకన్న, నాంపల్లి యాకయ్య, అంబటి ఎల్లస్వామి, కొండేటి శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచులు పెంచాల కుమారస్వామి, రాయపురం కుమారస్వామి, గ్రామస్తులు చీపురు వెంకటస్వామి, మల్లెపాక ఐలయ్య, మల్లెపాక రాజు, అందె కృష్ణమూర్తి, మల్లెపాక కుమారస్వామి, యువజన సంఘం సభ్యులు, మైదం వెంకటేష్, మైదం కార్తీక్, చిన్నపెల్లి శ్రీకాంత్, పొన్నాల శ్యామ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గర్భిణీ స్త్రీకి దంత సంరక్షణ ఎంతో అవసరం

### వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తి

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

ప్రతి నెల ప్రతి గర్భిణీ స్త్రీ కి నోటి సంరక్షణను తప్పనిసరి చేస్తూ వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో దంత సంరక్షణ ప్రతి గర్భిణీకి అనే కార్యక్రమాన్ని శుక్రవారం వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిగుళ్ళు, దంత సమస్యలు గర్భస్థ దశలో పిండం ఎదుగుదలను నిరోధించి తక్కువ బరువు, నెలలు నిండని ప్రసవాలు అయ్యే ప్రమాదం ఉందన్నారు. హార్మోన్ స్థాయిల హెచ్చుతగ్గుల వల్ల గర్భిణీ స్త్రీలలో దంత సమస్యలు తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉందన్నారు. ఆసుపత్రి దంత వైద్యులు డాక్టర్ అపర్ణ, డాక్టర్ భరత్ రెడ్డిలను సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తి అభినందించారు. అనంతరం ఆసుపత్రి స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ పూర్ణిమ మాట్లాడుతూ గర్భస్థ దశలో నోటి, దంత సమస్యలను నివారించకుంటే పిండం ఎదుగుదలలో ఇంకా అనేక రుగ్మతలు వచ్చే అవకాశం ఉందని పరిశోధనలు చెబుతున్నాయని అన్నారు. వర్ధన్నపేట ఆసుపత్రిలోని డెంటల్ డిపార్ట్మెంట్ లో ప్రతి మూడు నెలలకు ఒకసారి కనీసం దంత వైద్య పరీక్షలు చేసుకునే విధంగా రోగులను ప్రోత్సాహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా దంత వైద్యులు డాక్టర్ అపర్ణ, డాక్టర్ భరత్ రెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తి, డాక్టర్ పూర్ణిమల చేతుల మీదుగా గర్భిణీ స్త్రీలకు మౌత్ వాష్ లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ సిస్టర్ మిరియం, ఫ్లోరెన్స్, నర్సింగ్ సూపరింటెండెంట్, సిస్టర్స్, వైద్యులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి

### మాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెపాక రవిందర్

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెపాక రవిందర్ అన్నారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమంను రాష్ట్ర అధ్యక్షుడు జన్ను రాములు అధ్యక్షతన ప్రజాసంఘాలను కలుపుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో ఎక్కడ లేని విధంగా భారత దేశంలో కులవ్యవస్థ ఉండడం వలన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు, మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తూ అత్యున్నతమైన భారత రాజ్యాంగాన్ని దేశ ప్రజలకు అందించిన మహానుభావుడు అని కొనియాడారు. తన పేరు చెప్పుకొని సంఘాలు నడిపేవారు, పాలకులు ప్రతి ఒక్కరూ ఆయన కోరుకున్న సమాజాన్ని నిర్మించే దిశగా ప్రయాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జన్ను నర్సయ్య, ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్, మాస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మారపెల్లి ఎల్లయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి, టీఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మరుపట్ల అంజయ్య, సీనియర్ నాయకులు రిటైర్డ్ ఏంఈఓ హన్మకొండ సుధాకర్, ఎమ్మార్పిఎస్ కళాకారుడు బరిగల బాబు, జనగాం చంద్రమౌళి, అంబేద్కర్ సంఘం నాయకులు వివేకానంద, కొండేటి భాస్కర్, కాంగ్రెస్ నాయకులు చీటురి రాజు, జంగిలి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సమాజ నిర్మాణమే డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు నిజమైన నివాళి

### డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సామూహిక పుస్తక పఠనం

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



జ్ఞాన సమాజ నిర్మాణమే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు నిజమైన నివాళి అని వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ పూర్వ మండల అధ్యక్షుడు, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విజ్ఞాన కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వర్ధంతిని పురస్కరించుకొని సామూహిక పుస్తక పఠనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ ఆర్ఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లందాస్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యవాద పరిరక్షణ కొరకై విద్యావంతులు, మేధావులు కృషి చేయాలని దళిత బహుజనల రాజ్యాధికారం కొరకై అహర్నిశలు శ్రమించాలని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ ఆలోచన విధానాన్ని క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రాంతాల వారికి తెలియజేసే విధంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పాఠశాల స్థాయిలలో విద్యార్థులకు రాజ్యాంగం పట్ల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర పట్ల అవగాహన కొరకై ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మామిండ్ల చెన్నయ్య యాదవ్, అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జనగాం చంద్రమౌళి, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద, చింత మురళి, రామారపు పర్వతాలు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమ సమాజ నిర్మాణ దార్శనికుడు బిఆర్ అంబేద్కర్

### అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### వర్ధన్నపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

దేశ స్వాతంత్ర్య అనంతర కాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయం పాలన కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అందించారని వర్ధన్నపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మైస సురేష్, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమానికి వర్ధన్నపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక తదితర రంగాలలో అణగారిన వర్గాలకు సమాన వాటా సమ న్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడంలో బాబా సాహెబ్ అంబేద్కర్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైనదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సమ్మెట సుదీర్, మార్కెట్ డైరెక్టర్ బచ్చు గంగాధర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోశాల వెంకన్న, సిలివేరు శ్రీధర్ యాదవ్, పులి శ్రీను, పాలకుర్తి సారంగపాణి, ఎండీ అన్వర్, కొండేటి బాలకృష్ణ, మరుపట్ల సాయి, ఖీమా నాయక్, సమ్మెట రాంబాబు, చీటూరి రాజు, దుబ్బాక శివ, ఐత సుధాకర్, విలాసారాపు వెంకటేష్, బూర అశోక్, బొంత కాంతం, ప్రశాంత్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.




## హౌసింగ్ బోర్డ్ ప్రక్కన వక్ఫ్ భూమిలో

# గుడియా? అక్రమణా?

- ఖరీదైన వక్ఫ్ భూమి కోసం
- మున్సిపల్ ప్రజాప్రతినిధులతో వ్యాపారస్తుల బేరసారాలు?
- వక్ఫ్ భూముల కబ్జాలపై ఉక్కుపాదం మోపుదాం అంటున్న రేవంత్ ప్రభుత్వం
- యదేచ్ఛగా కొనసాగుతున్న ఆక్రమణలు, నిర్మాణాలు మున్సిపల్ నెంబర్లతో రిజిస్ట్రేషన్లు.
- కోడూరు రాయ్ చౌదరి కొన్నది గోరంత... రోడ్లు పోగా విక్రయించింది కొండంత!
- ఒక నెంబర్‌లో కొని మూడు నెంబర్లతో రిజిస్ట్రేషన్లు
- గుడి నిర్మాణం కోసం కేటాయించిన భూమి నాదంటే నాదంటున్న వ్యాపారస్తులు... ముమ్మరంగా సాగుతున్న పైరవీలు?
- రెవిన్యూ, మున్సిపల్ అధికారులు విచారణ జరిపి చర్యలు చేపట్టాలంటున్న ప్రజలు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి




ప్రభుత్వ భూములు,వక్ఫ్, ఎండోమెంట్ భూములతో పాటు, చెరువులు, కుంటలు నాల, ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ భూములను కబ్జాల గురరౌ తుంటే, వాటిపై ఫిర్యాదులు అందగానే సంబంధిత అధికారులు ఉపేక్షించకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరిస్తున్న తరుణాన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ పక్కన వక్ఫ బోర్డు భూములు ఇదేచ్ఛగా అక్రమలకు గురవుతున్నాయని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. భువనగిరి మున్సిపల్ అధికారులు ఇంటి పన్ను వసూళ్ల కోసం కేటాయిస్తున్న ఇంటి నెంబర్ల తో భువనగిరి సబ్ రిజిస్టర్ ఆమ్యామ్యాలకు కక్కుర్తిపడి ముమ్మరంగా రిజిస్ట్రేషన్ చేస్తూ చిరాస్తిపరులగా చేస్తున్నారన్న ఆరోపణలు కోకాకోలాలు. 1954లో రూపొందించిన వక్ఫ్ బోర్డు చట్టం ప్రకారము,1963 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కలిగి ఉన్న వక్ఫ్ బోర్డు భూములను సర్వే చేసి గుర్తించారు. అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ చేసి ప్రతి రెవెన్యూ కార్యాలయానికి భూముల పరిరక్షణ కోసం పంపింది. ఈ క్రమంలో హైదరాబాద్ కు సమీపంలోని భువనగిరిలో కోట్లాది రూపాయల విలువైన వక్ఫ్ భూములు కలిగి ఉన్నాయి. అందులో భాగంగా రెవెన్యూ రికార్డు ప్రకారము పట్టణంలో కలిగి ఉన్న హౌసింగ్ బోర్డ్ ప్రక్కన సర్వేనెంబర్ 816, 817, 834 తో పాటు 838 లో విలువైన భూములు కలిగి ఉన్నాయి. వాటిని పరిరక్షించే సంబంధిత అధికారులు లేకపోవడంతో అన్ని ప్రాంతానికి గురవుతున్నాయి. ఈ క్రమంలో 838లో కలిగి ఉన్న భూముల్లో 1.05 గుంటల భూమి, ఒకరి పేరు, 1-16 గుంటల భూమి మరొకరి పేరు నమో దేవుండగా 15 గుంటల భూమి కోడూరు రాయి చౌదరి అన్న అతను డాక్యుమెంట్ నెంబర్ 3020/1983 లో సర్వేనెంబర్ 817, 834 లో 280 గజాలు, అదేవిధంగా డాక్యుమెంట్ నెంబర్ 3178/1983 లో 22 గుంటల భూమిని మొహమ్మద్ నిజాముద్దీన్ తో పాటు మరో తొమ్మిదిమంది చేశారు.ఇట్టి కొనుగోలు చేసిన భూమిలో సదర్ కోడూరు రాయ్ చోదరి కొనుగోలు చేసింది ఒక సర్వేనెంబర్ అయితే విక్రయించిన 12 ప్లాట్ లలో సర్వేనెంబర్ 816, 817, 834, 838/2 లో సుమారు 2654 చదరపు గజాల భూమిని రోడ్లు మినాయించి వివిధ వ్యక్తులకు విక్రయించాడు. అంటే రియల్ టర్ల గోల్ మాల్ గత నాలుగు దశాబ్దల క్రితం నుండి వెలుగు చూస్తుందన్న దానికి నిదర్శనం. ప్రస్తుతం ఈ వక్ఫ భూముల్లో ఎవరికి వారే భవనాలను నిర్మించుకోవడం మున్సిపల్ రెవెన్యూ అధికారులు ఇంటి నెంబర్ లు కేటాయించడం, టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్టు వ్యవరించడం పారిపోటుగా కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో భువనగిరి పట్టణానికి చెందిన ప్రజా ప్రతినిధులతో పాటు పాటు ఇద్దరు వ్యాపారస్తులు ఖాళీగా ఉన్న వక్ఫ్ స్థలంపై కనబడింది, అయితే వార్డు కౌన్సిలర్ సిసి రోడ్లు వేయించడం గతం లో జరిగింది. ఈ క్రమంలో ఒక వ్యాపారి సుమారు 600 గజాల భూమిపై సిమెంట్ ప్లేట్లతో కబ్జా చేశాడు, ఫిర్యాదులు అందుకున్న మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు తు తు మంత్రంగా ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో ఇదే అదునగా మరో వ్యాపారి తాను కూడా ఆక్కడే మరో 600 చదరపు గజాల భూమి తనకున్నదని అట్టి తన భూమి నుండి సిసి రోడ్‌ను వేయడం జరిగిందని మున్సిపల్ అధికారులకు గతంలో ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న పాత్రికేయులు సదరు వ్యాపారస్తుల వద్ద కలిగి ఉన్న డాక్యుమెంట్లు చూపించమని కోరగా మీకెం దుకు చూపిస్తాం, మేము కొనుగోలు చేసిన భూమి డాక్యు మెంట్లు మా దగ్గరే ఉన్నాయని అవసరం ఉన్న చోట చూపి స్తామని హెచ్చరిం చడం జరిగింది. తదనంతరం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రజా ప్రతినిధుల హెచ్చరికలతో కబ్జాల గ్రోత్ అన్న స్థలం కొలతలు వేసి అట్టి స్థలం గుడి నిర్మాణానికి కేటాయించేందుకు వార్డ్ ప్రజా ప్రతినిధులు ఒప్పుకున్నారని ప్రకటించి తదుపరి చర్యలకు పూనుకోకపో వడమే గాక సదర్ భూమిపై కన్నేసిన వ్యాపారిస్తులకు నోటీసులు ఇచ్చి ఏ అధికారికంగా వారు వక్ఫ భూమిని కబ్జా చేయాలని చూస్తున్న విషయం కోరకపోవడం విశేషం.. అయితే మరో వ్యాపారి వ్యాపారి రాజకీయ పలుకుబడితో తన వక్ఫ స్థలంలో సిసి రోడ్డు వేయించారని గతంలో మున్సిపల్ కమి షనర్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. మరో వ్యాపారి నా దగ్గర కూడా డాక్యుమెంట్ ఉన్నది ఎందుకు చూపించాలె అని దాటవేయటంతో తమ కెందుకు మున్సిపల్ అధికారులే చూసుకుంటారులే అని భావించి డాక్యుమెంట్లు అడగటం మానేసుకున్నారని తెలిసింది. అయితే సదరు వ్యాపారస్తులు మున్సిపల్ అధికారులతో వాగ్వివాదానికి దిగిన దాఖలాలు గతంలో చోటు చేసుకున్నాయి. ఇలా ఆరు నెలల గడిచిన అనంతరం ఒక వ్యాపారి ఒక రాజకీయ నాయకుడితో మున్సిపల్ ప్రజాప్రతినిధులతో బేర సారాలకు దిగినట్లు రాజకీయ వర్గాలలో ముమ్మరంగా చర్చకు తెరలేపారు.. అయితే ఎటువంటి రిజిస్టర్ డాక్యుమెంట్ లేకుండా నాదంటే నాదంటూ సుమారు మూడున్నర దశాబ్దాల అనంతరం ప్రకటించుకుంటున్న వారి దగ్గరున్న రికార్డులను, డాక్యుమెంట్లను సదరు సంబంధిత అధికారులు పరిశీలించి, చట్టపర చర్యలు తీసుకుంటూ అట్టి భూమిలో ప్రజల కోరిక మేరకు గుడి నిర్మాణం చేపడితే బాగుంటుందని వార్డు ప్రజలు ఎమ్మెల్యేతో కోరుతున్నారు. అయితే వక్ఫ భూములను ప్రజాప్రతినిదులు పరిరక్షిస్తారా, లేక వార్డు ప్రజల కోరిక మేరకు అట్టి స్థలంలో గుడి నిర్మిస్తారా ? లేక సంప్రదింపులు జరుపుకొని నీకింత... నాకింత..అంటూ ఇరు ధనికి వ్యాపారస్తులు ములాఖాతై సుమారు కోట్ల రూపాయలు విలువ చేసే వక్ఫ భూమిని పంచుకుంటారా వేచి చూడాల్సిందే అని వార్డ్ ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికైనా భువనగిరి ఎమ్మెల్యే చొరవ తీసుకొని హౌసింగ్ బోర్డ్ పక్కన కలిగిఉన్న ఖరీదైన వక్ఫ్ భూములను పరిరక్షించేందుకు సంబంధిత అధికారులతో సర్వే చేయించి హద్దు రాళ్లను నాటాలని పట్టణ ప్రజలు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కోరుతున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

TIMES OF VARTHA (07-12-2024)MADKA_times of varha main (13-2).qxd 12/7/2024 6:34 AM Page 11




# కళాకారులకు యాదవుల సన్మానం

**టైమ్స్ఆఫ్ వార్త-హనుమకొండ:**
హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలో శుక్రవారం యాదవ కులస్తుల కులానికి సంబంధించిన యాదవుల కులం కథల బొమ్మలు తీయడం జరిగిందని జిఎంపిఎస్ అయినవోలు మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... పూర్వంలో పెద్దిరాజు, కాటమరాజు, వల్ల రాజు ఇలా ఎన్నో యాదవుల కథలు, యాదవుల సంస్కృతి, వారి చరిత్రను తెలిపే కళాకారులకు అభినందనలు తెలిపి, వారికి శాలువాతో సన్మానించారు. యాదవుల కుల కథలు తెలిపే కళాకారులు (మందుచ్చొల్లు) జానపదాల కథలను గత 15 రోజుల నుండి యాదవ కులం చరిత్రను తెలిపే కథలను ప్రజలకు వివరించారు. అందులో భాగంగా శుక్రవారం యాదవ కులం బొమ్మలు తీయడంతో వారి త్యాగం ముగియడం జరిగిందన్నారు. యాదవ కుల పెద్దలందరూ కలిసి మా చరిత్రలు తెలుపుతూ జీవనం సాగిస్తున్న కళాకారులకు ఈ సన్మానం చేయడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు నక్క కొమురయ్య, కత్తుల రాజమల్లు, నల్లబెట్ట వెంకటయ్య, మాజీ వార్డ్ మెంబర్ సంగం శ్రీనివాస్, ఉడుత చంద్రయ్య, ఉడుత ఉప్పలయ్య, తీగల ఆగయ్య, కత్తుల రాజు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు రుణ పరిమితి పెంపు



(మొదటి పేజీ తరువాయి)..

గత సమీక్షలో ఈ అంచనా 7.2 శాతంగా ఉంది. జులై-సెప్టెంబరు త్రైమాసికంలో వృద్ధి రేటు అంచనాల కంటే భారీగా తగ్గి 5.4 శాతంగా నమోదైంది. దీంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25కు గాను జీడీపీ అంచనాలకు భారీగా కోత పెట్టింది. 2023-24లో ఏకంగా 8.2 శాతం వృద్ధి చోటు చేసుకుంది. దీంతో పోల్చితే భారీగా తగ్గనుందని స్పష్టమవుతోంది. 2024-25లో రిటైల్ ద్రవ్యోల్బణం అంచనాలను ఆర్బీఐ పెంచింది. గతంలో దీన్ని 4.5శాతంగా పేర్కొనగా.. తాజాగా 4.8 శాతానికి పెరగొచ్చని విశ్లేషించింది. ఆహార పదార్థాల ధరల పెరుగుదలతో ద్రవ్యోల్బణం అంచనాలను పెంచాల్సి వచ్చిందని శక్తికాంత తెలిపారు. బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు బలంగా కొనసాగుతున్నాయన్నారు. రూపాయి విలువను బలోపేతం చేసేందుకు ఎన్ఆర్ఐ డిపాజిట్లపై వడ్డీరేటు పరిమితిని పెంచుతున్నామన్నారు.

## గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు కుదరదు

(మొదటి పేజీ తరువాయి)..



వయో పరిమితిని 44 ఏళ్ల నుంచి 46 ఏళ్లకు పెం చింది. దీంతో 46 ఏళ్ల వరకు అభ్యర్థులు ఈ గ్రూప్1 పోస్టులకు దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించింది. రాష్ట్రంలో గ్రూప్-1 ఉద్యోగాలను భర్తీ చేసే క్రమంలో ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరిలో జారీ చేసిన జీవో 29 పెద్ద వివాదాన్నే రేపింది. ఈ జీవో వల్ల ఎస్సి, ఎస్టి, బిసిలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, దీనిని రద్దు చేయాలని అభ్యర్థులు డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఇందులో 354 పోస్టులు ఎస్సి, ఎస్టి, బిసి సహా ఇతర రిజర్వ్డ్ కేటగిరీ అభ్యర్థులకు కేటాయించారు. ఇవి పోగా మిగిలిన 209 పోస్టులకుగాను 1:50 నిష్పత్తిలో ప్రిలిమినరీ పరీక్షలో టాప్ 10,450 ర్యాంకులు సా ధించిన వారందరినీ మెయిన్స్‌కు ఎంపిక చేస్తారు. వీరిలో టాప్ మార్కులు సాధించిన ఎస్సి, ఎస్టి, బిసి అభ్యర్థులు కూడా ఉంటా రు. ఇక 354 పోస్టులకు 1:50 నిష్పత్తి చొప్పున 17,700 మంది రిజర్వ్డ్ కేటగిరీల అభ్యర్థులను మెయిన్స్‌కు ఎంపిక చేయాల్సి ఉంటుం ది. కానీ జీవో నెంబర్ 29 కింద మొత్తం 563 పోస్టులకూ రిజర్వేషన్ కేటగిరీతో నిమిత్తం లేకుండా 1:50 నిష్పత్తి ప్రకారం మొత్తం టాప్ 28,150 ర్యాంకులు సాధించిన వారందరినీ గుంపగుత్తగా మెయిన్స్‌కు ఎంపిక చేశారని అభ్యర్థులు చెబుతున్నారు.

### రిజర్వేషన్ కేటగిరిలో..

అయితే ఈ విధానంలో ఒకవేళ ఏదైనా రిజర్వ్డ్ కేటగిరీకి అభ్యర్థులు తక్కువ పడితే 28,150 తర్వాతి వారిని తీసుకుంటున్నారని, ఓపెన్ కేటగిరీ కింద అర్హత సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులను రిజర్వేషన్ కేటగిరిలో కలుపుతున్నారని ఆరోపిస్తున్నారు. ఇది రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు పూర్తి విరుద్ధమని పేర్కొంటున్నారు. అందువల్ల జీవో 29ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. జీవో 55కు అనుగుణంగా మొత్తం 563 పోస్టులకు ఎంపిక చేపడితే 28,150 మందికి మాత్రమే మెయిన్స్‌కు అవకాశం లభిస్తుందని చెబుతున్నారు. కానీ.. జీవో 29వల్ల అదనంగా మరో 3,233 మందిని మెయిన్స్‌కు ఎంపిక చేశారని, దీంతో మొత్తం అభ్యర్థులు 31,383 మంది అయ్యారని వివరిస్తున్నారు. జీవో 55 ప్రకారమే మెయిన్స్‌కు అభ్యర్థులను ఎంపిక చేయాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు.

### జీవోలు ఏం చెబుతున్నాయి?

జీవో 29లో రిజర్వేషన్‌ల ప్రకారం కాకుండా నేరుగా మల్టీజోన్ పోస్టుల సంఖ్యకు 50 రెట్ల మంది అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అప్పుడు రిజర్వుడు కేటగిరీల్లో అభ్యర్థుల సంఖ్య 1:50 నిష్పత్తి కంటే తక్కువగా ఉంటే, ఆ తర్వాత మెరిట్ వారిని కూడా అదనంగా తీసుకుంటారు. తెలంగాణ స్టేట్ సబార్డినేట్ సర్వీస్ నిబంధనల్లోని రూల్ 22, 22ఎ ఆధారంగా వీరిని ఎంపిక చేస్తారు. ఇందుకోసం జీవో 55లోని అంశం 'బి'లో మార్పులు చేసి జీవో 29ని ప్రభుత్వం జారీ చేసింది. జీవో 55 ప్రకారమైతే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు అభ్యర్థుల ఎంపికను మల్టీజోన్ వారీగా ఉన్న పోస్టులకు రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను అనుసరిస్తూ కమ్యూనిటీ, జెండర్, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగులు, స్పోర్ట్ తదితర కేటగిరీల్లో 1:50 నిష్పత్తిలో గుర్తిస్తారు. దీని ప్రకారం గతంలో 503 పోస్టులకు 1:50 నిష్పత్తిలో మెయిన్స్‌కు అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉండేది.

## శైలజ కుటుంబానికి ఎంఎల్‌సి కవిత రూ. 2 లక్షల ఆర్థిక సాయం

ప్రభుత్వ పాఠశాలలో విషాహారం తిని మరణించిన శైలజ కుటుంబానికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత రూ.2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. శైలజ కుటుంబాన్ని ఎవరు పట్టించుకోవడం లేదన్న విషయాన్ని కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా తెలంగాణ జాగృతి నాయకులు పార్వా చంద్రశేఖర్ ఎంఎల్‌సి కవిత దృష్టికి తీసుకొచ్చారు. దాంతో చలించిపోయిన ఎంఎల్‌సి కవిత రూ. 2 లక్షల మేర ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. తాను స్వయంగా వాంకిడిలో పర్యటించి శైలజ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శిస్తామని తెలిపారు. కాగా, ప్రభుత్వం ఆ కుటుంబానికి తగిన ఆర్థిక సాయం చేయడమే కాకుండా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, వ్యవసాయ భూమి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.హామీల అమలుపై ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నించాలి : ప్రజలకు కవిత పిలుపు

బూటకపు హామీలతో తెలంగాణ యువతను కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. యువకులకు ఇచ్చిన హామీలు ఏమైయ్యాయని ప్రశ్నించారు. హామీలు ఏమైయ్యాయని కాంగ్రెస్ పార్టీ నాయకులను గట్టిగా ప్రశ్నించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన తెలంగాణ జాగృతి నాయకులతో శుక్రవారం నాడు తన నివాసంలో ఎంఎల్‌సి కవిత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి కవిత మాట్లాడుతూ యువ వికాసం కింద రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తామని, విద్య జ్యోతుల పథకం కింద ఎంఫిల్, పిహెచ్‌డి పూర్తి చేసిన ఎస్సి, ఎస్టి యువతకు రూ.5 లక్షలు ఇస్తామని చెప్పి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు వాటి ప్రస్తావనే చేయకపోవడం శోచనీయమని విమర్శించారు.

## ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులకే.. నేరగాళ్లకు కాదు

(మొదటి పేజీ తరువాయి)..



అలాగే, ఇప్పుడు బీటెక్, ఎంటెక్, పీజీ, పీహెచ్‌డీలు చేసిన వారు కానిస్టేబుల్ ఉద్యోగంలో చేరుతున్నారు. ఆక్టోపస్, గ్రేహౌండ్స్, ఏసీబీ, సీఐడీ తరహాలో వీరిలో కొందరికి డ్రగ్స్, సైబర్ నేరాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వండి" అని సూచించారు. సైబర్ నేరాల్లో గత ఏడాది రూ.12 కోట్లు రికవరీ చేస్తే ఈ ఏడాది రూ.100 కోట్లు చేశారని తెలిపారు. ప్రమాదకర సింథటిక్ డ్రగ్స్ తెలంగాణను పట్టిపీడిస్తున్నాయని, అందుకే టీజీ న్యాబ్ ఏర్పాటు చేశామని, వందలాది మంది సిబ్బందిని కేటాయించామని, దాంతో, మత్తు పదార్థాలు విక్రయించే వారు రాష్ట్రంలోకి రావాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు. ఈ వ్యసనం కాలేజీల్లోనే కాకుండా స్కూళ్లకూ పాకిందని, పిల్లలు మత్తుకు బానిసలైతే అభివృద్ధికి భంగం కలుగుతుందని, దీనిపై విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

### డాబు, దర్పం ప్రదర్శిస్తే లోపలెయ్యండి

పోలీస్ స్టేషన్లకు వచ్చి డాబు, దర్పం ప్రదర్శించే వారిని నిర్దాక్షిణ్యంగా లోపలెయ్యాలని ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ రెడ్డి నిర్దేశించారు. "పోలీసులు బాధితుల పట్ల గౌరవంగా, మర్యాదగా వ్యవహరించాలి. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే క్రిమినల్స్‌తో ఫ్రెండ్లీగా ఉండమని కాదు. బాధితులకు, అన్యాయం జరిగిన వారు స్టేషన్‌కు వచ్చినప్పుడు వారికి న్యాయం చేసే విధంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలి. కబ్జాకోరులు, హంతకులు, ఆర్థిక నేరగాళ్లతో ఫ్రెండ్లీగా ఉండమని కాదు" అని స్పష్టం చేశారు. కొందరు పోలీసుల తీరుతో అందరూ విమర్శలు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొందని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ప్రజా ప్రతినిధి కూడా మర్యాదగా వ్యవహరించాలని, వాళ్లు అమర్యాదగా వ్యవహరించినప్పుడు మీరు మర్యాదగా ఉంటే కొన్ని సందర్భాల్లో చేతగానితనంగా సమాజానికి సందేశం ఇచ్చినట్లు అవుతుందని చెప్పారు. నేరగాళ్లు ఎంతవారైనా.. రాజకీయ నాయకులైనా హోదాతో సంబంధం లేకుండా లోపలెయ్యాలని నిర్దేశించారు. ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా తీసుకున్నామని, భవిష్యత్తులో వారికి మరిన్ని అవకాశాలు పెంచుతామని, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అసిస్టెంట్లుగా పలువురు ట్రాన్స్‌జెండర్లకు సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు.

### హోంగార్డులకు రోజుకు వెయ్యి

"పోలీసులతో సమానంగా అవసరమైతే అంతకంటే ఎక్కువగా హోం గార్డులు పనిచేస్తున్నారు. వారికి ప్రస్తుతం ఇస్తున్న రోజువారీ గౌరవ వేతనం రూ.921 నుంచి వెయ్యి రూపాయలకు పెంచుతున్నాం. వీక్లీ పరేడ్ అలవెన్స్‌ను రూ.100 నుంచి రూ.200కు పెంచుతున్నాం. హోంగార్డులు ప్రమాదవశాత్తు చనిపోతే కుటుంబానికి రూ.5 లక్షలు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వం ఆలోచన చేసింది. ప్రమాదంలో చనిపోయే హోంగార్డులకు ఇప్పటి వరకు ఎలాంటి పరిహారం చెల్లించే విధానం లేదు. అందుకే వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది" అని వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డు ఇచ్చేందుకు విధివిధానాలు తెస్తున్నామని, హోం గార్డులకు కూడా హెల్త్ కార్డులు, ఆరోగ్యశ్రీ వంటి మెరుగైన వైద్య సహాయం అందిస్తామని ప్రకటించారు. వీటన్నిటినీ జనవరి ఒకటో తేదీ నుంచి అమలు చేస్తామన్నారు. హోం గార్డు నుంచి డీజీపీ వరకు వారి పిల్లలు చదువుకునేందుకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌ని తలదన్నేలా యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని, ఇది వచ్చే విద్యా సంవత్సరం నుంచి అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

## హోంగార్డులకు వరాలు

**రోజువారీ వేతనం రూ.920 నుంచి వెయ్యికి పెంపు వీక్లీ పరేడ్**

**అలవెన్స్ రూ.100 నుంచి రూ.200కు హెచ్చింపు విధి**

**నిర్వహణలో మరణిస్తే రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వ**


**ఉద్యోగుల మాదిరి వైద్య సదుపాయాలు జనవరి 1 నుంచి**

**అమల్లోకి.. ప్రమాదంలో మరణించిన ఐపిఎస్‌లకు రూ.2కోట్ల**

**ఎక్స్‌గ్రేషియా అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా**

**స్కూల్ డ్రగ్స్ కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు పోలీస్ శాఖ**

**నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ వేడుకలో సిఎం రేవంత్**



**హైదరాబాద్ :** హోంగార్డుకు సిఎం రేవంత్‌రెడ్డి వరాల జల్లు కురిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యి ఏడాది పూర్తయిన సందర్భంగా జరుపుతున్న ప్రజా పాలన విజయోత్సవాల్లో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం రాష్ట్ర పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఎన్టీఆర్ మార్గ్ లోని హెచ్ఎండిఏ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. పోలీసుశాఖలో కీలక పాత్ర పోషించే హోంగార్డులకు ప్రస్తుతం వారికి ఇస్తున్న రోజు వారి జీతం రూ.920 నుంచి 1000 కి పెంచుతున్నట్టు ప్రకటించారు. అలాగే వీక్లీ పరేడ్ అలవెన్స్‌ను రూ. 100 నుంచి రూ. 200 కు పెంచుతున్నామని వెల్లడించారు. విధి నిర్వహణలో ఏదైనా ప్రమాదం జరిగి హోంగార్డు మరణిస్తే వారి కుటుంబానికి రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇస్తామని పేర్కొన్నారు. హోం గార్డుకు కూడా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి వైద్య సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ప్రమాదంలో మరణించిన ఐపిఎస్ కుటుంబానికి రూ.2 కోట్ల ఎక్స్ గ్రేషియా ఇస్తామన్నారు. ఇవన్నీ జనవరి 1 వరకు అమలు చేస్తామని స్పష్టం చేశారు. పోలీసు కుటుంబాల పిల్లలకు యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ను అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేశామని అన్నారు. పోలీస్ సిబ్బంది పిల్లలకు ఈ స్కూల్ లో 1వ తరగతి నుంచి డిగ్రీ వరకు సైనిక్ స్కూల్, డిఫెన్స్ స్కూల్స్ వంటి ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచిత విద్య అందిస్తామని తెలిపారు. అంబేద్కర్ రాజ్యాంగానికి 75 ఏళ్లు పూర్తయిందని, రాజ్యాంగం లోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ ఏర్పడిందన్నారు. రాజకీయ ఒత్తిడి, పైరవీలకు తావులేకుండా పాలన అందిస్తున్నట్లు చెప్పారు. ఎలాంటి పైరవీలు లేకుండా పోలీసులకు పదోన్నతులు, బదిలీలు జరిపామన్నారు. పోలీసు, అగ్నిమాపక శాఖలో 15 వేల మందికి నియామక పత్రాలు అందించామని తెలిపారు. పిజిలు, పిహెచ్‌డీలు చేసిన వారు కూడా కానిస్టేబుల్ ఉద్యోగాలకు వస్తున్నారన్నారు. సైబర్, డ్రగ్స్ రూపంలో కొత్త నేరాలు పుట్టుకొస్తున్నాయని తెలిపారు. గంజాయి, కొకైన్, హెరాయిన్ మన రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్నాయన్నారు. యువతకు సైబర్ క్రైమ్ విభాగంలో శిక్షణ ఇవ్వాలని డిజిపిని కోరుతన్నానని తెలిపారు. టిజి న్యాబ్‌కు డిజిపి స్థాయి అధికారిని నియమించామన్నారు. కఠిన చర్యలు చేపట్టి గంజాయి, డ్రగ్స్‌ను అరికడుతున్నామని తెలిపారు. డ్రగ్స్ రవాణాదారులు ఇక్కడికి రావాలంటేనే భయపడాలన్నారు. డ్రగ్స్ విష వలయం గురించి పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రత్యేక శిక్షణ పొందిన వారితో విద్యార్థులకు పాఠాలు చెప్పించాలన్నారు. పిల్లల భవిష్యత్తు గురించి పాఠశాలల యాజమాన్యాలకు బాధ్యత ఉండాలని తెలిపారు. విద్యా సంస్థల యాజమాన్యాలతో పోలీసు కమిషనర్లు సదస్సులు నిర్వహించాలన్నారు. డ్రగ్స్ కేసులకు సంబంధించి ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి 6 నెలల్లోగా తీర్పులు వచ్చేలా చూస్తామని తెలిపారు. రాష్ట్రంలో మొత్తంగా 94 వేల మంది పోలీసులు ఉన్నారన్నారు. ఎక్కడ తీవ్రవాద కార్యకలాపాలు జరిగినా మన పోలీసుల సాయం తీసుకుంటామన్నారు. పోలీసు ఉద్యోగం భావోద్వేగం, ప్రభుత్వ ప్రతిష్టను పెంచే బాధ్యత అని అన్నారు. బాధితుల పట్ల పోలీసులంతా గౌరవంగా, మర్యాదగా మెలగాలని సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే నేరగాళ్లు, కబ్జారాయుళ్లకు అండగా ఉండటం కాదన్నారు. పోలీసు పేరు వినిపిస్తే చాలు నేరగాళ్లు భయపడేలా ఉండాలని తెలిపారు. కొందరు పోలీసుల తీరు కారణంగా అందరికీ చెడ్డ పేరు వస్తుందన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066